17 వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 10 ఫిబ్రవరి 2024
పేజీలు : 13

## 11లేదా 12న కాంగ్రెస్ కండువా కప్పుకోనున్న పట్నం దంపతులు...!



సీఎం రేవంత్ రెడ్డితో పట్నం దంపతులు(ఫైల్ పోటో).

3 లో

- ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు క్లారిటీ ఇచ్చిన పట్నం దంపతులు
- చేవెళ్ల ఎంపి టికెట్ హామీతో కాంగ్రెస్‌లో చేరుతున్న పట్నం దంపతులు
- పట్నం దంపతులు కాంగ్రెస్ చేరనున్నడంతో ఉమ్మాడి రంగారెడ్డిలో మరింత బలపడనున్న కాంగ్రెస్

# చిన్న చెరువు శిఖాన్ని మింగేశారు

- అంజాన్ కొట్టిన రెవెన్యూ, ఇరిగేషన్, హెచ్ఎండీల అధికారులు
- కుంట్లూరు రెవెన్యూ పరిధిలో అక్రమార్కుల భూబాగాతం
- అభ్యంతరాలున్నా... పట్టించుకోకుండా ఎల్పీ నంబర్ జారీ
- రైతుల పేరుతో ప్రభుత్వ భూమిలోంచి వెంచర్‌కు రోడ్డు
- ఆమ్యామ్యాల ఎరతో... ఆఘమేఘాలమీద కదిలిన ఫైళ్లు



చిన్న చెరువు కబ్జాను పరిశీలిస్తున్న హెచ్ఎండీఏ అధికారులు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరా 09) : కళ్లముందే కదలాడే చిన్న చెరువు, విలేజీ మ్యాప్‌లోనూ స్పష్టంగా కన్పిస్తున్న ఆనవాళ్లు, ఎన్ని ఆధారులున్నా... కొందరి పెద్దలు, రియాల్టర్ల కన్ను పడింది. అంతే ఇరిగేషన్ అధికారులు కళ్లుమూసుకుని నిరంభ్యంతర పత్రాలు జారీ చేసేశారు. తామేమీ తక్కువ తిన్నామా? అంటూ హెచ్ఎండీఏ కూడా ఇందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. అంతే అక్రమార్కులు ఆ చెరువును శరబట్టారు. ఏకంగా చెరువు శిఖంలో వెంచర్‌కు లే అవుట్ పర్మిషన్ (ఎల్పీ నంబర్) సైతం వచ్చేసింది. కనీసం రోడ్డు కూడా లేని ఈ భూములకు ఎల్పీ నంబర్ ఎలా జారీ చేశారో ఇప్పటికీ అంతు చిక్కడం లేదంటూ కొందరు స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇంకేముందు విలువైన ప్రభుత్వ భూమి ప్రైవేటు వ్యక్తులకు దారి చూపించగా, ఈ విషయం తెలియక ఇందులో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు వర్షాకాలంలో నిండా మునిగిపోయే దుస్థితి నెలకొన్నది. ప్రజావసరాల కోసం ఉపయోగపడే చెరువులు, కుంటలతో పాటు ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ యంత్రాంగం విలువైన భూమిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టి స్వామి భక్తిని చాటుకున్నారు.

**ప్రైవేటు వెంచర్‌కు దారి చూపిన అధికారులు**

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుంట్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 176లో 12.37 ఎకరాల్లో చిన్న చెరువు శిఖం భూమి ఉంది. దీనికి ఆనుకుని సర్వే నంబర్లు 174, 175లు కూడా ఉన్నాయి. సర్వే నంబర్ 176లోని 0.32 గుంటల శిఖం భూమితో పాటు సర్వే నంబర్ 174లోని 4.38 ఎకరాలు, సర్వే నంబర్ 175లోని 1.20 ఎకరాల పట్టా భూముల్లో కలిపేశారు. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే భారీ వరద కూడా ఇదే భూమి నుంచి చిన్న చెరువులోకి చేరుతుంది. విలువైన ఈ భూములపై ఏళ్లుగా వివాదం కూడా కొనసాగుతోంది. విలేజీ మ్యాప్‌లో చెరువు శిఖం అని స్పష్టంగా కన్పిస్తున్నా... అవేవీ పట్టించుకోకుండా నిరంభ్యంతర పత్రాలు జారీ చేశారు. ఈ భూముల్లోకి వెళ్లేందుకు సరైన మార్గం కూడా లేదు. రైతులు తమ భూముల్లోకి వెళ్లేందుకు ఆ పక్కనే ఉన్న ప్రభుత్వ భూమి నుంచి 100 ఫీట్ల రోడ్డు ఇవ్వాలని ఆ మాజీ ప్రజాప్రతినిధి బంధువు, అప్పటి జిల్లా ఉన్నతాధికారిని అభ్యర్థించారు. అడిగిందే తడవుగా ఆర్డీఓ, తహశీల్దార్, సర్వేయర్‌లు రంగంలోకి దిగారు. కుంట్లూరు నుంచి తట్టి అన్నారం వెళ్లే మార్గం నుంచి సర్వే నంబర్ 207లోని మిగతా 2లో

## ఆగమవుతున్న విద్యా వ్యవస్థ!

- ప్రతి యేటా 10 ఫలితాల శాతం తగ్గుతున్న వైనం..
- ప్రభుత్వ పాఠశాలల్లో అధికారుల పర్యవేక్షణ శూన్యం
- జిల్లాలో కొన్ని యేళ్లుగా తిష్టవేసిన పలువురు అధికారులు
- గత యేడాది 10 పరీక్ష ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలో ఆకరి స్థానం
- ఈ సారైనా ఉత్తీర్ణత శాతం పెరిగేనా..?
- క్షేత్రస్థాయిలో పని చేయని అధికారులను బదిలీ చేయాలంటున్న జిల్లా ప్రజలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09): వికారాబాద్ జిల్లాలో రోజు రోజుకు విద్యావ్యవస్థ ఆగమవుతుంది. మిగతా 3లో

## ప్రభుత్వ భూములను పరిరక్షించే బాధ్యత రెవెన్యూ అధికారులదే



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09) : ప్రభుత్వ భూములను పరిరక్షించే బాధ్యత రెవెన్యూ అధికారులపైన ఉందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. ఆర్డీఓలు, మండల కార్యాలయాల్లో ప్రభుత్వ భూముల రికార్డులను పరిశీలించి కబ్జాలకు గురికాకుండా చూడాలని అన్నారు. శుక్రవారం రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిగతా 2లో

## వికారాబాద్‌లో పర్యటించిన ఎన్నికల కమిషన్ అదనపు కార్యదర్శి మల్లారెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి09) :ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీ ప్యాట్ల మొదటి స్థాయి పరిశీలనను ఎన్నికల కమిషన్ అదనపు కార్యదర్శి, ఎఫ్ఎల్సి పరిశీలకుడు ఎ.మల్లారెడ్డి, వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తో కలిసి పరిశీలించారు. శుక్రవారం పట్టణంలోని ఈవీఎం గిడ్డంగిలో భద్రపరిచిన, ఈవీఎం, వివి ప్యాట్ మొదటి విడత పరిశీలన ప్రక్రియలో చేపడుతున్న వివరాలను సాంకేతిక నిపుణులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఎల్సిలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డిఓ విజయకుమారి, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# చిన్న చెరువు శిఖాన్ని మింగేశారు

**మొదటిపేజీ తరువాయి...** ప్రభుత్వ భూమిలో నుంచి 40 ఫీట్ల రోడ్డు (ఆరు గుంటలు) లెక్కించి, రైతుల పేరుతో రియల్టర్లకు దారి చూపించారు. రెవెన్యూ, ఇరిగేషన్ ఇంజనీర్లు ఇచ్చిన ఎన్‌ఓసీలతో హెచ్‌ఎండీఏకు దరఖాస్తు చేసుకున్నారు. వెంచర్ ఏర్పాటుకు హెచ్‌ఎండీఏ లే అవుట్ (ఎల్పీ నంబర్ 061226/ జీహెచ్‌టీ/ ఎల్‌టీ/ యూ6/ హెచ్‌ఎండీఏ/08062023) పర్మిషన్ ఇవ్వడం కొసమెరుపు.

***అసలు కథ మరోలా ఉంది***

ఈ సర్వే నంబర్లలోని భూముల్లో దాదాపు 35 ఏళ్ల క్రితమే గ్రామ పంచాయతీ అనుమతితో లే అవుట్ చేసిన ఆ భూమి యజమాని జీవీ సుబ్బారావు నుంచి ఓ రియల్టర్ జీపీఏ చేసుకుని వీటిలో 85 ప్లాట్లు చేశారు. అయితే వివిధ ప్రభుత్వ విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులు వీటిని కొనుగోలు చేశారు. కొంతకాలానికి ఆ భూములను తమ పిల్లల పేరున గిఫ్ట్ డీడ్ కూడా చేశారు. హయత్‌నగర్, వనస్థలి పురం సహా ఆ చుట్టు పక్కల కాలనీల నుంచి భారీగా వరద పోటెత్తేది. మురుగు నీరు కూడా ఇదే భూమిలో నిల్వ ఉండటం, నిర్మాణానికి యోగ్యంగా లేకపోవడంతో కొనుగోలుదారులు కూడా ఈ అంశాన్ని పెద్దగా పట్టించుకోలేదు. అప్పటికే ఈ భూ ములకు ఇతరులకు విక్ర యించిన సదరు రైతు తనకున్న రాజకీయ పలుకుబడితో మళ్లీ ఈ భూములను తన పేరున మార్పించుకున్నారు. ధరణిలోని లొసుగులను అడ్డుపెట్టుకుని, ఈ భూములను మళ్లీ తన పేరున నమోదు చేయించుకున్నారు. ఓ రియల్ ఎస్టేట్ సంస్థ ఈ భూములను కొనుగోలు చేసి, పాత వెంచర్‌లోని హద్దు రాళ్లను చెరిపేసి, కొత్తగా హెచ్‌ఎండీఏకు దరఖాస్తు చేసుకుంది. మాజీ ఎమ్మెల్యే ఆదేశాలతో హెచ్‌ఎండీఏ సైతం వీటికి ఎల్పీ నంబర్ జారీ చేసింది. ఈ విషయం కొనుగోలు దారులకు తెలిసి వారంతా ఆందోళన వ్యక్తం చేశారు. భూములను కబ్జా చేసిన వారిపై హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశామని వారు తెలిపారు. తాజాగా శుక్రవారం వీరంతా జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. స్పందించిన కలెక్టర్ వెంటనే ఈ భూములపై సమగ్ర నివేదిక సమర్పించాల్సిందిగా ఆర్డీఓ, తహశీల్దార్లకు ఆదేశాలు జారీ చేయడం కొసమెరుపు.

***చెరువు కబ్జాకు గురైనట్లు గుర్తించిన అధికారులు***

అబ్దుల్లాపూర్‌మెట్ : మండలం పెద్ద అంబర్‌పేట పరిధి కుంట్లూర్ చిన్న చెరువులో వెలుస్తున్న అక్రమ వెంచర్‌ను హెచ్‌ఎండీఏ ప్లానింగ్ అధికారులు శుక్రవారం సందర్శించారు. ప్రభుత్వ భూమిలోంచి వెంచర్‌లోకి నేరుగా రోడ్డును వేయటంతో పాటు యధేశ్చగా చిన్న చెరువును అక్రమించి ఎఫ్‌టీఎల్ పరిధిలో ఏకంగా వెంచర్ వేస్తూ చెరువును మాయం చేస్తున్న వెంచర్‌దారుల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిఫల్ వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణవిజయశేఖర్ రెడ్డి ప్రిన్సిఫల్ సెక్రటరీ(ఎంఏయూడీ), హెచ్‌ఎండీఏ కమీషనర్ దానకిషోర్‌కు ఫిర్యాదు చేసిన నేప థ్యంలో హెచ్‌ఎండీఏ ప్లానింగ్ అధికారి ప్రభాకర్ రెడ్డి, జూనియర్ ప్లానింగ్ అధికా రిణి శైలజా తమ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెరువులో చేప డుతున్న వెంచర్‌ను వారు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చిన్న చెరువు ఎఫ్‌టిఎల్ పరిధి, బఫర్ జోన్‌ను వారు అడిగి తెలుసుకున్నారు. అలాగే చిన్న చెరువు నుంచి పెద్ద చెరువు వరకు ఉన్న నాలాను సైతం వారు పరిశీలించారు. కాగా చిన్న చెరువు ద్వారానే పెద్ద చెరువులోకి వరద నీరు చేరుతుందని వైస్ చైర్ పర్సన్ సంపూర్ణవిజయశేఖర్ రెడ్డి అధికారులకు తెలిపారు. వెంచర్ ఎఫ్‌టిఎల్ పరిధిలోకి వస్తుందా లేదా అని తెలుసుకోకుండా ఇరిగేషన్ డీఈఈ, ఏఈఈలు ఎలా ఎన్‌ఓసీ జారీ చేస్తూ అనుమతులు ఇచ్చారని ఆయన అధికారులను ప్రశ్నించారు. చిన్న చెరువు కబ్జా వల్ల పెద్ద చెరువు సైతం కనుమరుగైయ్యే ప్రమాదం ఉందని ఆయన అధికారుల ముందు ఆవేదన వ్యక్త చేశారు. చిన్న చెరువు కబ్జాతో ఎగువ నుంచి వచ్చే వర్షపు నీరు పెద్ద చెరువులోకి చేరకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి గ్రామంలో తాగు, సాగు నీటికి ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు. కాసులకు కక్కుర్తి పడి చెరువునే మింగేస్తున్న అధికారుల తీరు పై శేఖర్‌రెడ్డి మండిప డ్డారు. అక్రమ వెంచర్ దారుల వల్ల గొలుసుకట్టు చెరువులు అన్యాక్రాంతం అయ్యే ప్రమాదం ఉందని ఆయన అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా గతంలో భారీ వర్షాలతో తెగిన చిన్న చెరువు కట్టను ఆయన అధికారులకు చూపించారు. దీంతో పాటు విలేజ్ మ్యాప్‌లో ఉన్న చిన్న చెరువును దానికి అనుసంధానంగా ఉన్న పెద్ద చెరువు ఆయన అధికారులకు చూపించారు. కాగా కుంట్లూర్ చిన్న చెరువులో వెలుస్తున్న వెంచర్‌ను తాము క్షేత్రస్థాయిలో పరిశీలించిన నేపథ్యంలో దీని పై పూర్తి నివేదికన తయారు చసి ఉన్నతాధికారులకు అందిస్తామని పీఓ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎఫ్‌టీఎల్ పరిధిని ఏర్పాటు చేసి చెరువులో వెలుస్తున్న అక్రమ వెంచర్‌ను తొలగించి భాద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఓరుగంటి గొండల్ హరీష్ రెడ్డి, నితిన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్‌పై అవిశ్వాసానికి రంగం సిద్ధం..



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 09); మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ పై అవిశ్వాసానికి రంగం సిద్ధం అయిందా అంటే అవును అనే సమాధానం వస్తుంది. విశ్వసనీయులు తెలిపిన సమాచారం మేరకు శుక్రవారం రాత్రి కల్లా అవిశ్వాసానికి రంగం సిద్ధం అవుతుందని తెలియ వచ్చింది. మేయర్ దుర్గా దీప్ లాల్ పై ఆమె పార్టీ లోనే (భారత రాష్ట్ర సమితి) వ్యతిరేక వర్గం తయారు అయిందని, మేయర్ ఎప్పుడూ తాము చెప్పిన పనులు చేయలేదని ఆమె కాకుండా ఆమె అనుచరులు దగ్గరుండి పనులు చేస్తున్నారని అపోహ ఉంది. దీనిని ఆసరాగా చేసుకుని భారత రాష్ట్ర సమితి కూడా మేయర్ కు వ్యతిరేకంగా ఓటింగ్కు సిద్ధం అయినట్లు సమాచారం. ఇది ఇలా ఉండగా డిప్యూటీ మేయర్ విక్రమ్ రెడ్డి పై అంతగా వ్యతిరేకత లేకపోయినా ఆయనకు ఆయన తన వర్గాన్ని తయారు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇది ఇలా ఉండగా కాంగ్రెస్ పార్టీ నుండి పి. పద్మ భాస్కర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ నుండి మేయర్ అభ్యర్థిగా లీలా రవి నాయక్ పోటీ చేస్తున్నట్లు సమాచారం అందుతుంది. ఇటీవల మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో అనేక ప్రాంతాలలో ఇష్టారాజ్యంగా భూములు కబ్జా అవుతున్నాయని మున్సిపల్ కమిషనర్ కు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదులు అందిన స్థానిక అధికారులు పట్టించుకోవడంలేదని కలెక్టర్ స్పందించిన స్థానిక మున్సిపల్ కమిషనర్ స్పందించడం లేదని ఆయా పార్టీల మున్సిపల్ కార్పొరేషన్ ఆవేదనతో ఉన్నారు.ఆ ఆవేదనే అవిశ్వాస తీర్మానానికి రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు వార్తలు అందుతున్నాయి. ఇవి ఎంతవరకు వెళతాయో... ఎదురు చూడాల్సిందే....!!

## పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం..




మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 9)ః బడిలో ఆకలి శీర్షిక గాంచి వెంటనె స్పందించిన వీ ఆర్ ఫర్ సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో మినుములు, బెబ్బర్లు, అలసందలు, బటానీలు, చేనిగలు, పెసర్లు, సోయాగింజలు, మసూర్ పప్పు, చిక్కుడు గింజలు, పల్లీలు, ఉలవల మొత్తం 11 రకాల పౌషకాహరాల మిశ్రమ ధాన్యాలతో తయారు గావించిన అల్పాహారాన్ని ట్రస్టు సభ్యులైన అందె లక్ష్మణ్‌రావు, నరేష్, సత్యనారాయణ పవర్ల ఆర్థిక సహకారాలతో మణికొండ మున్సిపల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న 206 మంది విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్‌నాయక్ సమక్షంలో మొదటి విడతగా నాలుగు రోజులు ఇస్తున్నామని ట్రస్టు కన్వీనర్ నిర్మల్ చంద్ గోలేచ, కోశాధికారి దీలీప్ కక్కడలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి లోటు రాకుండా 15 రోజుల వరకు తిను బండారాలను అందించడానికి ప్రయత్నిస్తామన్నారు.

## 15 వార్డు సమస్యల పరిష్కారానికి కృషి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 9 )మున్సిపాలిటీ లోని 15వ వార్డు ప్రతిభా నగర్ కాలనీలో కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ తో కలిసి పర్యాటించారు. వార్డులలో నెలకొన్న సమస్యలను కౌన్సిలర్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి కృాషి చేయాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల కోడ్ వల్ల నిలిచిన అండర్ డ్రైనేజ్ పనులను పరిశీలించారు. కాలని వాసుల కోరిక మేరకు త్వరలోనే పనులను పూర్తి చేస్తామని కమిషనర్ తెలపారు.

### ప్రభుత్వ భూములను పరిరక్షించే బాధ్యత

# రెవెన్యూ అధికారులదే

**మొదటిపేజీ తరువాయి...**విద్యా సంస్థలకు, పరిశ్రమలకు, హెచ్‌ఎమ్‌డిఏకు, ఇతర అవసరాలకు కేటాయించబడిన ప్రభుత్వ భూముల రికార్డులను సమర్పించాలని సూచించారు. జిల్లాలోని చెరువులు కబ్జాలకు గురికాకుండా ఎఫ్.టి.ఐలను గుర్తించాలని తెలిపారు. అక్రమ ఇసుక, మట్టి తవ్వకాలు జరగకుండా గట్టి నివారణ చర్యలు చేపట్టాలని తహశీల్దారులను ఆదేశించారు. ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి మండల అధికారులు ఖచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులను నమోదు చేయుటకు ప్రజావాణి రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. రిజిస్టర్‌లో నమోదు చేయడం ద్వారా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, వాటిలో ఎన్ని పరిష్కరించడం జరిగిందని, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని తెలుస్తుందని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన సమస్యలపై సత్వరమే స్పందించి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, ఆర్డీఓలు, తహశీల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ శశాంక సమావేశం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09) : ఎస్.ఎస్.ఆర్ - 2024 తుది ఓటరు జాబితాపై జిల్లా కలెక్టర్ శశాంక గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం నాడు శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ... ఎస్.ఎస్.ఆర్ - 2024 కార్యక్రమంలో భాగంగా జనవరి 22 వరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తుది ఓటరు జాబితాను రూపొందించడం జరిగిందని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా పరిధిలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలలో మొత్తం 35 లక్షల 91 వెయ్యి 987 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. తుది ఓటరు జాబితాను అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలోని బూత్ లెవెల్ అధికారుల వద్ద, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించే తహశీల్దార్ కార్యాలయాలలో, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఓటర్ జాబితా లిస్ట్ ను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పరిశీలించుకోవచ్చని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఓటర్ జాబితాను అందజేస్తామని అన్నారు. గుర్తింపు లేని రాజకీయ పార్టీల వారు ఓటర్ జాబితా కొరకు ఖర్చు భరించవలసి వస్తుందని తెలిపారు. రానున్న పార్లమెంటు ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులను నియమించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పి.వి కి భారత రత్న యావత్ బ్రాహ్మణ జాతికి గర్వ కారణం

### హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారతదేశ మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ పి.వి. నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అత్యున్నత పురస్కారం ప్రకటించడం యావత్ సమాజానికి గర్వకారణమని తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చింతపల్లి మంగపతి రావు, అధ్యక్షులు పోచంపల్లి శ్రీధర్‌రావు, కార్యదర్శి నందిరాజు లక్ష్మీనారాయణలు తెలిపారు. ఆలస్యమైనా భారత రత్న పురస్కారం బహుభాషా కోవిదుడు, వివిధ రంగాల్లో భూ, ఆర్థిక సంస్కరణలు తెచ్చిన పి.వి. కి ఇవ్వడం భారత రత్న పురస్కారానికే వన్నె తెచ్చిందని ఈ సందర్భంగా వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పివికి భారత రత్న ప్రకటించడం పట్ల యావత్ బ్రాహ్మణ జాతికి గర్వ కారణంగా ఉందన్నారు. దేశానికి విశేష సేవలందించిన మహానుభావుడికి భారత రత్న ఇవ్వడం ముదాహవం అన్నారు.

## 11లేదా12న కాంగ్రెస్ కండువా కప్పుకోనున్న పట్నం దంపతులు!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి09): ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ,మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డి దంపతులు ఈ నెల 11 లేదా 12న కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు పట్నం దంపతులు గురువారం సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు.సీఎం రేవంత్ రెడ్డి,పట్నం దంపతులు మధ్య ఎప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరే విషయంపై చర్చ జరిగినట్లు తెలిసింది. మరి పట్నం దంపతులతో పాటు బీఆర్ఎస్ పార్టీలోకి ఇంకా ఎవరెవరూ వె ళ్తారనేది స్పష్టత రాలేదు.పట్నం మహేందర్ రెడ్డి సోదరుడు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి,పట్నం మహేందర్ రెడ్డి అన్న కుమారుడు షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డిలు వారితో కలిసి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరతారా లేదా అనేది వేచిచూ డాలి.ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో పార్టీలో చేరడం ఆలస్యమైనట్లు తెలిసింది.నేడు,రేపు అసెంబ్లీకి సెలవులు ఉండటంతో పట్నం మహేందర్ రెడ్డి దంపతులు సీఎం రేవంత్ రెడ్డితో కలిసి నేడు లేదా రేపు ఢిల్లీకి వెళ్లి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమైనట్లు తెలుస్తుంది.దీనిపై ఇంకా అధికారంగా ఎలాంటి సమాచారం రాలేదు.పట్నం దంపతులు మాత్రం పక్కగా కాంగ్రెస్‌లో పార్టీలో చేరనున్నారు.చేవెళ్ల ఎంపి టికెట్ హామీతో పట్నం మహేందర్ రెడ్డి దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు సమాచారం.ఏది ఏమైనా పట్నం మహేందర్ రెడ్డి దంపతులు కాంగ్రె స్ పార్టీలో చేరనున్నడంతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడనుంది.

## ఆగమవుతున్న విద్యావ్యవస్థ!

**మొదటిపేజీ తరువాయి...**

వివిధ పరీక్షల్లో ఈ జిల్లా విద్యార్థుల ఉత్తీర్ణత శాతంలో రాష్ట్రంలో ఏనాడు మొదటి స్థానంలో వచ్చిన పాపాన పోలేదు. ప్రతి యేటా ఈ జిల్లా 10 పరీక్షల ఫలితాల్లో చివరి స్థానానికి చేరుకుంటుంది. గత ఏడాది 10 పరీక్షల్లో 59.46 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 33వ స్థానానికి పరిమితమైంది. విద్యాశాఖ అధికారులు.. ఉపాధ్యాయులు ఏ విధంగా తమ విధులను నిర్వర్తిస్తున్నారో ఈ ఫలితాలను చూస్తే స్పష్టమవుతుంది. కాగ ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం ఎన్నో నిధులు కేటాయిస్తున్నప్పటికీ, ఆ పాఠశాలలను అన్ని విధాల ప్రోత్సహిస్తున్నప్పటికి ఇక్కడ ఉన్న అధికారులు క్షేత్ర స్థాయిలో పని చేయకపోవడంతో సామాన్య ప్రజలకు విద్య అందడం లేదని చెప్పవచ్చు. జిల్లా అధికారి పకడ్బందీ చర్యలు తీసుకొని ప్రతి పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు గట్టి దిశా నిర్దేశాలు చేస్తు విద్యార్థుల భవిష్యత్తు కోసం క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తే వికారాబాద్ జిల్లా అన్ని పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెరిగే అవకాశాలు ఉంటాయి. కాని ఇక్కడ అలా జరగడం లేదు.. విద్యాశాఖలో నిర్లక్ష్యపు అధికారుల పని తీరు వలన ఈ జిల్లా రోజు రోజుకు వెనకబడుతుందని పలువురు పేర్కొంటున్నారు.

**★కొన్ని యేళ్లుగా జిల్లాలో తిష్టవేసిన అధికారులు....**

వికారాబాద్ జిల్లా విద్యాశాఖలో పలువురు అధికారులు సుమారు 5 నుండి 10 సంవత్సరాలుగా ఇదే జిల్లాలో తిష్టవేశారు. సాధారణంగా ప్రతి ప్రభుత్వ అధికారులకు 2 నుండి 3 సంవత్సరాలలోపు బదిలీలు ఉంటాయి. ప్రభుత్వ అధికారులకు బదిలీలు సర్వసాధారణం. కాని జిల్లా విద్యాశాఖలో మాత్రం కొందరు అధికారులు వికారాబాద్‌కు బదిలీపై వచ్చి కొన్ని యేళ్లు కావస్తున్నప్పటికి వారికి బదిలీలు కాకపోవడం గమనార్హం. ఒకే జిల్లాలో వారు ఇన్ని సంవత్సరాలు విదులు నిర్వహించడంతో వారు ఆడిందే.. ఆట పాడితే పాటగా మారిందని ప్రజలు పేర్కొంటున్నారు. కొత్త ప్రభుత్వంలోనైనా నిర్లక్ష్యపు అధికారులను బదిలీ చేసి కొత్త అధికారులకు పోస్టింగ్ ఇచ్చి జిల్లాలో విద్యావ్యవస్థను మెరుగుపర్చేలా ఇప్పటి ప్రభుత్వం కృషి చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

**★ఈ సారైనా 10 ఫలితాల శాతం పెరిగేనా..**

గత ఏడాది 10 ఫలితాల్లో 33వ స్థానానికి పరిమితమైన ఈ జిల్లా.. ఈ సారైనా అధికారులు, ఉపాధ్యాయుల పని తీరు మెరుగుపరుచుకొని 10లో ఉత్తీర్ణత శాతం పెంచుతారని పలువురు ఆశిస్తున్నారు. విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించకపోవడంతోనే జిల్లా వెనుకబడిందని వారిపై గతేడాది అనేక ఆరోపణలు వచ్చాయి. ఈ సారైనా గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా ఉత్తీర్ణశాతం పెంచుతారని జిల్లా ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.

## మార్చి 06 - 11 వరకు కీసరగుట్ట

# శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

● ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహించాలి ● జాతరకు వచ్చే సామాన్య భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి ● ఆన్ లైన్ టిక్కెట్ల ద్వారా రామలింగేశ్వరస్వామి దర్శన సౌకర్యం కల్పించాలి ● మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి,09): మహా శివరాత్రిని పురస్క రించుకుని, మేడ్చల్ - మల్కాజి గిరి జిల్లా కీసర మండలం కేంద్రంలోని కీసర గుట్ట (కేసరగిరి) శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు వచ్చే నెల మార్చి 6 నుంచి 11 వరకు జరుపుతున్నందున ఇక్కడ అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించి,సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుం డా చూడాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. శుక్రవారం షామీర్ పేట లోని మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ గౌతం, మల్కాజిగిరి డిసిపి పద్మజ తో కలిసి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై అధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో కలెక్టర్ గౌతం మాట్లాడుతూ...

ఈ బ్రహ్మోత్సవాలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సదుపాయాలు కల్పించాల న్నారు. మహా శివరాత్రి సందర్భంగా, కీసర గుట్ట బ్రహ్మోత్సవాలు మార్చి 6వ, తేదీ నుంచి మార్చి 11వ, తేదీ వరకు జరుగుతాయని, మార్చి 8న, మహా శివరాత్రి పండగ ఉంటుందని కలెక్టర్ చెబుతూ, పండుగను పురస్కరించు కుని కీసరగుట్టకు సామాన్య భక్తుల సంఖ్య ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందు న, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి, ఈ సారి ఆరు క్యూలైన్ల లో మూడు క్యూ లైన్లు సామాన్య భక్తులకు ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు త్వరగా దైవ దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**ఆన్ లైన్ టికెట్ బుకింగ్ సదుపాయం:**

గత సంవత్సరం మాదిరిగా భక్తుల సౌకర్యార్థం స్వామి వారిని దర్శించుకొనేం దుకు ఆన్లైన్లో టిక్కెట్లు బుక్ చేసుకొనే సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్న ట్లు,ఆ విధంగా దైవ దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

**ఎలాంటి పాసులు అనుమతించరు:**

కీసరగుట్టలో మార్చి 6వ, తేదీ నుంచి మార్చి 11వ, తేదీ వరకు ఎలాంటి పాస్ లు అనుమతించరని అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు వస్తే వారికి సంబంధించిన గుర్తింపు కార్డును చూపించిన తర్వాతనే దర్శనానికి అనుమతిం చడం జరుగుతుందన్నారు.

కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు, జాగ్రత్తలు తీసుకుంటామ న్నారు. జాతర రోజుల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, జాతరలో పరిశుభ్రత ఉండాలని, అందుకు ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులను నిర్వహించడంతో పాటు ఎక్కడ కూడా అపరిశుభ్రత లేకుండా అవసరమైనప చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

దీంతో పాటు జాతరలో ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీసులు తమ విధులు సక్రమ ంగా నిర్వహించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. జాతర సమయంలో కరెంట్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవడంతో పాటు ఏమైనా ఇబ్బందులు ఉంటే ఇప్పుడే వాటిని సరి చేసుకోవా లని కలెక్టర్ గౌతం విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఈ జాతరకు జిల్లాతో పాటు వివిధ ఇతర ప్రాంతాల నుంచి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశ మున్నందున, అందుకు అవసరమైన ఏర్పాట్లు ఇప్పటి నుంచే చేయాలని కలెక్టర్ సూచించారు. జాతర సమయంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు చోటు చేసుకోకుండా అగ్ని మాపక సిబ్బంది అప్రమ త్తంగా ఉండాల న్నారు. ఇందుకు ఫైరింజన్‌ను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమీక్ష సమా వేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి,డిఆర్వో హరిప్రియ,ఆర్డీవో రాజేష్ కుమార్,ఆలయ కమిటీ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ,ఆలయ ఈవో నరేంద్ర,ఆలయ ధర్మకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు,జిల్లా అధికారులు,పోలీస్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## హరేరామ నామస్మరణతో మార్మోగిన పాండురంగ ఆశ్రమం : తరించిన భక్తులు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09) : శతకోటి హరేరామ సంకీర్తన లో భాగంగా దామరకుంటలోని పాండురంగాశ్రమంలో నిర్వహించిన సప్తాహం కార్యక్రమానికి శుక్రవారం మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. గ్రామంలోని శివాలయం నుంచి బయల్దేరి పాండురంగాశ్రమంలో హరేరామ హరేకృష్ణ అఖండ నామ సంకీర్తనలో పాల్గొని తరించారు. ఆశ్రమ పరిసరాలు హరేరామ నామ జపంతో మార్మోగింది. పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు హరేరామ భజనలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. శ్రీ సీతారామచంద్రస్వామి, శివుడు, రాధకృష్ణ భగవాన్ దేవతామూర్తులను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమరకత రామలింగేశ్వరాలయ చైర్మన్ మర్యాల వీరేషం, మాజి చైర్మన్ క్యాతం రవి, యువ భక్తులు నాగరాజుశర్మ, రవీందర్, అరుణ్, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**: పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 09): పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి 16వ వార్డు ఓల్డ్ విలేజ్‌లో శుక్రవారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా రోడ్లకు ఇరువైపులా పిచ్చిగడ్డి, పేరుకుపోయిన మట్టి కుప్పల తొలగింపు వంటి పనులను చేపట్టగా పనులను పరిశీలించిన ఆయన ఇంటింటికి తిరుగుతూ తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. చెత్తను మున్సిపల్ వాహనానికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మోటుపల్లి పోచమ్మ శ్రీనివాస్, కొఆప్షన్ సభ్యులు అక్రమ్ అలి, సానిటరీ ఇన్స్పెక్టర్ వాణి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాయి తేజ, సూపర్ వైజర్లు వినోద్, సాయి, సుభాష్ మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# 16న నిర్వహించే బంద్‌ను విజయవంతం చేయాలి



## -ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి

చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 9) : ఈనెల 16న నిర్వహించే సమ్మెగ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి తెలిపారు. శుక్రవారం సమ్మెకు సంబంధించి గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.....మోడీ ప్రభుత్వం ప్రజా, కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని మండిపడ్డారు. దేశంలో ఉన్న కేంద్ర, కార్మిక సంఘాలతో కలిసి దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్‌ను చేపడుతున్నట్లు తెలిపారు. పోరాడి సాధించికున్న 44 రకాల చట్టాలను నాలుగు కోడ్‌లుగా చేసి కార్మికులకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. రైతువ్యతిరేక చట్టాలు తెచ్చి 700మంది రైతుల చావులకు కారకులయ్యారన్నారు. 8గంటల పనిదినాన్ని 12గంటల పనిదినంగా మారుస్తూ జీవోలు తీసుకువస్తున్నారని మండిపడ్డారు. కనీస వేతనం రూ.26వేలు, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, 18డిమాండ్లపై సమ్మె జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు శివయ్య, అంజయ్య, మంజుల, రమాదేవి, మాధవరెడ్డి, రంజిత్, లింగంగౌడ్, శ్రీకాంత్, భాస్కర్, రాంచెందర్, ప్రభాకర్, సునీల్, రాజు, ఐలయ్య, క్రిష్ణ, శ్రీను, లక్ష్మయ్య, కృష్ణగౌడ్ తదితరులు ఉన్నారు.

# మండల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## మహేశ్వరం అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09): కందుకూరు మండల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ చిన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. కందుకూరు మండలా ప్రజా పరిషత్ కి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని శుక్రవారం కందుకూరు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, నాయకులు లక్ష్మారెడ్డి కోరారు. సానుకూలంగా స్పందిస్తూ మండలానికి రావాల్సిన నిధులను తప్పకుండా ఇప్పిస్తానని చెప్పడం జరిగినది గత రెండు సంవత్సరాలక్రితం కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డితో మాట్లాడి కందుకూరు మండలానికి 1 కోటి 60 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. అట్టి నిధుల పనులు చేపట్టడానికి అనుమతి ఇవ్వడానికి అధికారులను ఆదేశించమని అడగడం జరిగిందని వారు తెలిపారు. వెంటనే అధికారులకు ఫోన్ చేసి అనుమతి ఇస్తూ వెంటనే పనులు చేసుకోమని తెలిపారు. సానుకూలంగా స్పందిస్తూ మండలానికి రావాల్సిన నిధులు రావడానికి కృషి చేస్తానని తెలపడంతో ధన్యవాదాలు తెలిపినట్లు వారు పేర్కొన్నారు. నాలుగు



సంవత్సరాల నుండి ఎంపీటీసీలకు బడ్జెట్ లేక చాలా ఇబ్బందులు పడవలసి వచ్చినది అలాగే మళ్లీ ఎలక్షన్ లో నిలబడలేని పరిస్థితి ఎంపీటీసీలకు ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంద జ్యోతి పాండు, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండలం కో ఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, సీనియర్ నాయకులు బుక్క పాండురంగా రెడ్డి, వరికుప్పల బాబు, వత్తుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీ గంధంగూడ వాటర్ ట్యాంకును పరిశీలించిన తలారి ప్రేమ్‌కుమార్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09) : గంధంగూడ గ్రామంలో వాటర్ ట్యాంకును బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తలారి ప్రేమ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ యారెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. నెల రోజుల్లో పూర్తి స్థాయిలో పని పూర్తవుతుందని కాంట్రాక్టర్ చెప్పినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం నీళ్లు ఎక్కించడం జరిగిందని, త్వరలోనే నీళ్ల సమస్య పరిష్కారం కానుందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లుగా పదవీకాలం పూర్తిచేసుకున్నా.. ప్రజాసేవలో ముందుండాలి

### సర్పంచ్‌ల సత్కార కార్యక్రమంలో ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09): 5యేండ్ల పదవీకాలం పూర్తిచేసుకున్న మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లకు శుక్రవారం మండల పరిషత్ అధ్యక్షురాలు గౌరవరం పద్మారెడ్డి ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైస్ ఎంపిపి శంకర్‌నాయక్, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షులు, కలకొండ ఎంపిటిసి సభ్యులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి,మాడ్గుల, సుద్ధపల్లి, నాగిల్ల ఎంపిటిసిలు పులికంటి లక్ష్మిలక్ష్మయ్య, గ్యార వెంకటయ్య , పాలకూర్ల నారమ్మలతో పాటు తహసీల్దార్ నిరంజన్‌రావు, ఎంపిడిఓ రాఘవులు , ఎంపిఓ వేజన్న, మండల పశువైద్యాధికారి డాక్టర్ గ్యార శేఖర్, ఇంచార్జ్ ఎంఇఓ సర్ధార్‌నాయక్ , పంచాయతిరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఏఇ సూర్యవంశీ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్‌లు ఏర్పుల జంగయ్య,అందుగుల జయలక్ష్మిరాజు, పోలె కళయాదయ్య, కాట్రావత్ స్వప్నసురేష్‌నాయక్, ఆదిమల్ల పద్మశ్రీనివాస్, వి.రూపదేవిలాల్, గజ్జె విజయనిరంజన్‌గౌడ్, కూకుట్ల వెంకటమ్మజంగయ్య, పల్లేటి పద్మయాదయ్య, నేనావత్ లక్ష్మిభవానీసింగ్, దేవ్లనాయక్, యాదమ్మ, కె. హంసీరాంలాల్, పద్మజగదీశ్, జోజమ్మ, హన్మానాయక్, మాడ్గుల ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములును వివిధ గ్రామాల ఎంపిటిసి సభ్యులు, ప్రభుత్వశాఖల అధికారులతో కలిసి ఎంపిపి పద్మారెడ్డి పూలమాలలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సర్పంచ్‌లుగా పదవీ కాలం పూర్తిచేసుకున్నప్పటికి ప్రజాసేవలో ముందుండాలని కోరారు. నిస్వార్ధ సేవలకు సమాజంలో చిరస్థాయి గుర్తింపు ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది



మహేశ్వరం, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09):జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డిఆటో డ్రైవర్ల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పటి పాండురంగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పత్రిక ప్రకటనలో కప్పాటి పాండురంగా రెడ్డి తెలుపుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉందని అందులో భాగంగానే జరిగిన ఎన్నికల్లో సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు ఇస్తామని మ్యానిపాస్టోలో పెట్టడం జరిగిందని అన్నారు.మెట్రో రైల్, వోల్వో, ఊబర్ ప్రవేశ పెట్టినప్పుడు ఆటో డ్రైవర్లు వారి సమస్యలు బిఆర్ఎస్ నాయకులు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం మహలక్ష్మి పథకం ద్వారా మహిళలకు,బాలికలకు, ట్రాన్స్ జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో దీని ద్వారా వారు ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్ పల్లె వెలుగు, సిటీ మెట్రో బస్సుల్లో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రవేశ పెట్టడంతో పదిహేను కోట్ల మంది ప్రయాణం చేయడం వల్ల పేద మద్య తరగతి మహిళల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక అక్కసు వెళ్ళగక్కలేక ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టి ఎలాగైన రాబోయే పార్లమెంటు ఎన్నికలల్లో లబ్ధిపొందాలని చూస్తున్న బిఆర్ఎస్ నాయకుల పిచ్చి చేష్టలను ప్రజలు గ్రహిస్తున్నారన్నారని అన్నారు. నాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమములో ప్రధాన భూమిక పోషించిన ఆర్టీసీ కార్మికులు వారి సమస్యల పై అరవై రోజులు నిరవధిక సమ్మె చేసి నాటి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అహంకార దోరణికి ఎంతో మంది కార్మికులు బలి అయితే పట్టించుకోని కేసిఆర్ ప్రభుత్వం ఈ రోజు రాజకీయంగా పబ్బం గడుపుకోవడానికి అటో డ్రైవర్లను ఆత్మహత్యలు చేసుకునేలా ప్రేరేపించడం సిగ్గుచేటు అని పాండురంగా రెడ్డి అన్నారు.

# తెలంగాణ ముద్దుబిడ్డకు భారతరత్న

## తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవం



కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 09 ) : తెలంగాణ ముద్దు బిడ్డ భారత మాజీ ప్రదాని పివి నర్సింహరావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం పట్ల కాంగ్రెస్ యువ నాయుకుడు కనకమామాడి ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశానికి తన ఆర్థిక సంస్కరణలతో పురోగతిని సాధించి పెట్టిన మహనీయుడు దివంగత మాజీ పివి నర్సింహరావుకు భారతరత్న ప్రకటించడంతో తెలంగాణ ప్రజలు గర్విస్తుందని అన్నారు. అరుదైన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం గౌరవపురస్కారం ఎంపిక కావడంతో తెలంగాణ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రజాపాలన ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ బీ.శరత్‌చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09) : తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు కల్పిస్తున్న ప్రజా పాలన – ఆరు గ్యారంటీల పథకాలను అర్హులకు అందేలా చూస్తామని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్‌చంద్ర అన్నారు. ప్రజాపాలన – ఆరు గ్యారంటీల ఆన్‌లైన్ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీలలో గృహలక్ష్మి పథకంనకు సంబంధించిన ఆన్‌లైన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ప్రధానంగా 12, 16, 20, 21 డివిజన్లలో కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి, వార్డు సూపర్‌వైజర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# 2022-23 ఖరీఫ్, రబీ కాలం మిగులు

# సిఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సిఐకి వెంటనే డెలివరీ చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ వెల్లడి



.సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి09)ః2022-23 ఖరీఫ్, రబీ కాలం మిగులు సిఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సిఐకి వెంటనే డెలివరీ చేయాల్సిందిగా జిల్లా ఆదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఆయన రైస్ మిల్లర్లు సంబంధిత అధికారులతో సిఎంఆర్ రైస్ డెలివరీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 2022-23 సంవత్సరానికి సంబంధించిన ఖరీఫ్, రబీ మిగులు సిఎంఆర్ బియ్యాన్ని ఈనెల 29 వరకు ఎఫ్‌సిఐకి డెలివరీ చేయాలని ఆదేశించారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే బియ్యం ఎఫ్‌సిఐకి అందజేయాలని అన్నారు. మిల్లర్లు ఎవరైనా రీసైక్లింగ్ పాల్పడినట్లయితే వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారులు తమ పరిధిలోని మిల్లర్లను సంప్రదించి వారి సామర్థ్యం ప్రకారం సీఎంఆర్ డెలివరీ అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. మిల్లులలో ప్రస్తుతం నిల్వ ఉన్న ధాన్యాన్ని పరిశీలించి ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, పోరాసరఫరాల జిల్లా మేనేజర్ కొండల్ రావు, డిప్యూటీ తహసిల్దార్లు, రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలేశ్వర గుప్తా, శ్రీధర్ రెడ్డి, మిల్లర్ల యాజమాన్యులు పాల్గొన్నారు.

# కార్మికులకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఎంతో అవసరం

- గడువు ముగిసిన కార్డులు రెన్యువల్ చేసుకోవాలి
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ అంజయ్య



లేబర్ ట్రైనింగ్‌లో కార్మికులతో మాట్లాడుతున్న న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ అంజయ్య

పరిగి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ః భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఎంతో అవసరమని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా న్యాక్ (నేషనల్ కన్ స్ట్రక్షన్ ఆఫ్ అకాడమీ) అసిస్టెంట్ డైరెక్టర్ అంజయ్య అన్నారు. జన్ సహస్ మరియు అంకిత ఫౌండేషన్ సహకారంతో న్యాక్ (నేషనల్ కన్ స్ట్రక్షన్ ఆఫ్ అకాడమీ) అధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు పరిగి పట్టణంలో జరుగుతున్న 15 రోజుల స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ తరగతులను తాండూర్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శశివర్ధతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.... భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికుల కోసం నిర్వహిస్తున్న లేబర్ ట్రైనింగ్ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలంటే ఇలాంటి శిక్షణ తీసుకోవాలని తెలిపారు. లేబర్ కార్డు కలిగిన కార్మికులు శిక్షణ పొందడం ద్వారా నైపుణ్యం పెంపొందించు కోవచ్చు న్నారు. శిక్షణ ఇస్తూ శిక్షణ కాలంలో మధ్యాహ్న భోజన వసతి కల్పించి రూ.300 భృతి ఇస్తారని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ కూడా అందజేస్తారని పేర్కొన్నా రు. భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న ప్రతి ఒక్కరూ లేబర్ కార్డు తీసుకోవాల ని అందుకు ఇన్సూరెన్స్‌తో పాటు ఇతర సంక్షేమ పథకాలు కూడా లభిస్తాయని పేర్కొన్నారు. చాలా వరకు గ్రామాల్లో లేబర్ కార్డు కల వ్యవధి మురిసి పోయిన రెన్యువల్ చేయకుండా ఉంటున్నారని అలా రెన్యువల్ చేయకుండా ఉంటే కార్మికు డికి పథకాలకు అర్హత కోల్పోతారని వివరించారు. కార్మికుల లేబర్ కార్డులు కాల పరిమితి పూర్తయితే వెంటనే రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో జన్ సాహస్ మరియు అంకిత ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, న్యాక్ ట్రైనింగ్ ఇంచార్జీ ప్రసాద్, సీనియర్ ఫ్యాకల్టీ రాజయ్య పాల్గొన్నారు.



# మహేందర్ రెడ్డి కుటుంబంకు

# పార్టీలు మారడం వెన్నెతో పెట్టిన విద్యా

- తాండూరులో బిఆర్ఎస్ పార్టీని నాశనం చేశారు
- జిల్లా లైబ్రరీ మాజీ ఛైర్మన్ రాజు గౌడ్ వెల్లడి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాజు గౌడ్

తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 09)ః ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కుటుంబంకు తమ స్వార్థం కోసం తరచుగా పార్టీలు మారడం వెన్నతో పెట్టిన విద్య అని తాండూరుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు అన్నారు. మహేందర్ రెడ్డి తొ పాటు అయన భార్య జెడ్‌పి ఛైర్మన్ సునీత మహేందర్ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీలొకి పోవడానికి సిద్ధం కావడంతో ఈ ప్రాంతం ప్రజలు ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు దరిద్రం పోహిందని సంబర పడిపోతున్నారని అన్నారు. తాండూరు పట్టణంలోనీ తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో శుక్రవారం నాడు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లైబ్రరీ మాజీ ఛైర్మన్ రాజు గౌడ్ మాట్లాడుతూ... పట్నం కుటుంబం పార్టీలు మారడం సహజం అని అన్నారు. వారి స్వార్థం కోసం ఎన్ని పార్టీలు అయిన మారుతారని ఆయన చెప్పారు. మహేందర్ రెడ్డి కుటుంబంతో కాంగ్రెస్ పార్టీకి ఇక ఖష్టకాలం అని ప్రస్తుత ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

బిఆర్ఎస్ పార్టీలొ ఉంటూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన రోహిత్ రెడ్డికి వెన్నుపోటు పొడిచారని అన్నారు. పార్టీలో ఉంటూ అయన కుటుంబంతో పాటు అయన అనుచరులు కాంగ్రెస్ పార్టీకీ పని చేశారని ఆయన అన్నారు. తాండూరులో బిఆర్ఎస్ పార్టీ బలం తగ్గలేదని రోహిత్ రెడ్డి డెబ్బై ఎనిమిది వేల ఓట్లు సాధించారని కొందరి కుట్రలతోనీ కొన్ని ఓట్ల తొ ఓటమి చెందడం జరిగిందని అన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి పనులు చేయడం లేదని అన్నారు. అక్రమ ఇసుక తరలింపును అరికడుతాం అంటూ ఇసుక మాఫియా కు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మద్దతు ఇస్తున్నారని అన్నారు. ఇటీవలనే మంబపుర్ గ్రామానికి చెందిన నారాయణ రెడ్డి అనే ఒక్క కాంగ్రెస్ పార్టీ నేత ఇసుకను తరలిస్తే పోలీసులు పట్టుకున్నారని వెంటనే ఎమ్మెల్యే జోక్యం చేసుకొని పోలీస్ అధికారులపై ఒత్తిడి తెచ్చి కేసులు నమోదు కాకుండా చేశారని అన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సోదరుడు షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నారని రాజు గౌడ్ అన్నారు. ప్రజల్లో బలం లేని మురళీ కృష్ణ గౌడ్, రవి గౌడ్, దరసింగ్ ల మాటలు ఎవరూ నమ్మరు అని ఆయన చెప్పారు ఈ మీడియా సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు శ్రీనివాస్ చారి, వెంకట్ రెడ్డి, రా జప్ప గౌడ్, సాయి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మా శారద ఆసుపత్రిలో

# ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన

- మా శారద ఆసుపత్రి వైద్యులు రాజశేఖర్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09)ః ఆరోగ్యాన్ని మించిన సంపద లేదని మా శారద ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నేపల్లిలో గల మా శారద ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి వ్యక్తి భావించాలని ఆయన స్పష్టం చేశారు. మా శారద ఆసుపత్రిలో అనుభవం ఉన్న వైద్య బృందం రాజశేఖర్, చంద్రశేఖర్, సోహెల్ ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలను నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో 170 మందికి పైగా పరీక్షలు నిర్వహించుకోవడం విశేషమని కొనియాడారు 80 మందికి రక్తపోటు పరీక్షలు 24 మందికి ఎక్స్రేలు మరికొంతమందికి ఈసీజీలు పరీక్షించామని మా శారద ఆసుపత్రి వైద్య నిపుణులు రాజశేఖర్ తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 949319603 మా శారద ఆసుపత్రిలో సంప్రదించాలని కోరారు.

# మహబూబ్ సుభాని ఉరుసు జాతర మహోత్సవం

- అందరూ ఆహ్వానితులే
- కృషి రత్న అవార్డు గ్రహీత సిహెచ్ నరసింహ



పూడూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ః మహబూబ్ సుభాని ఖజా బంధనవాజ్ ఉరుసు జాతరలో పాల్గొని విజయవంతం చేయాలని కృషి రత్న అవార్డు గ్రహీత సిహెచ్ నరసింహ తెలిపారు. మండల పరిధిలోని నిజాంపేట్ మేడిపల్లి గ్రామంలో మహబూబ్ సుభాని జాతర ఈనెల 9వ తేదీ శుక్రవారం రోజున సాయంత్రం గంధం, 10 తేదీ శనివారం రోజున దీపారాధన, 11వ తేదీ ఆదివారం రోజున ఖవాలి కందుర్గ అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. చాలా ఏళ్ల నుండి ఈ ప్రాంతంలో ప్రజలు నమ్మకంతో జాతర ఉత్సవాలు జరుపుతున్నట్లు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని దేవుని కృపను పొందాలని అన్నారు ప్రజా ప్రతినిధులు పార్టీలకతీతంగా పాల్గొని ఈ విజయవంతం చేయాలని కోరారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి

# పిఆర్టీయు నిరంతరం కృషి



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ఃఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్టీయు నిరంతరం కృషి చేస్తుందని మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్, గౌరవ అధ్యక్షులు రాఘువేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బస్వరాజ్ అన్నారు. పిఆర్టీయు 53 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుక్రవారం పిఆర్టీయు స్థలంలో జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి 1971 లో సామల యాదగిరి స్థాపించిన సంఘం నేడు రాష్ట్రంలో మొదటి ఉపాధ్యాయ సంఘంగా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. నేటికీ కూడా ఉపాధ్యాయ సమస్యలను సాధించడానికి పిఆర్టీయు ఎనలేని కృషి చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం సీనియర్ ఉపాధ్యాయులు పరంధాములు, మండల విద్యాధికారి హాబీబ్ హమ్మద్ కి సంఘు ఆవిర్భావం సందర్భంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెంటయ్య, నరసింహులు, తావూరియా, సతీష్, దేవి మేడం, వెంకటయ్య, జిల్లా బాధ్యులు మహేశ్వర్ రెడ్డి, హన్మయ్య, మహేష్, శివప్రసాద్ వెంకట్ రాములు, సుధీర్, మండల బాధ్యులు దేవుల, శేఖర్, తిరుపతిరెడ్డి సంతోష్, ప్రవీణ్ ,పురుషోత్తం,బాల్య, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.



# కష్టనష్టాలెదురైనా అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్నాం

▶▶ గత ప్రభుత్వం సర్పంచ్‌లకు 6నెలలు చెక్ పవర్ లేకున్నా, రెండేళ్ళు కరోనా కష్టకాలం వెంటాడినా ప్రజాసమస్యల పరిష్కారంలో అలసత్వానికి తావివ్వలేదు ▶▶ అభివృద్ధి పనులకు గత పాలకులు సకాలంలో బిల్లులు ఇవ్వకున్నా వెనకడుగు వేయలేదు ▶▶ తమ గ్రామాభివృద్ధికి సహకరించిన అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, పాలకవర్గసభ్యులు, గ్రామస్థులకు కృతజ్ఞతలు: సత్కార కార్యక్రమంలోఆర్కపల్లి సర్పంచ్ ఏర్పుల జంగయ్య





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09): గ్రామ ప్రథమ పౌరులుగా పదవీబాధ్యతలు చేపట్టిన సర్పంచ్‌లకు గత ప్రభుత్వం 6 నెలల వరకు కూడ చెక్ పవర్ ఇవ్వకున్నా, దేశవ్యాప్తంగా రెండేళ్ళ పాటు కరోనా కష్టకాలం వెంటాడినా ప్రజాసేవను వీడలేదని, అదేవిధంగా గ్రామాభివృద్ధికి చేపట్టిన పనులకు సైతం గత పాలకులు సకాలంలో బిల్లులు ఇవ్వకుండ వేదింపులకు గురిచేసినా వెనుకడుగు వేయకుండ అనునిత్యం ప్రజలమధ్య ఉంటూ పంచాయతి పాలకవర్గంతో కలిసి గ్రామాభివృద్ధికి కృషిచేశానని మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి అలసత్వానికి తావులేకుండ చర్యలు చేపట్టిన తనకు సర్పంచ్‌గా రెండు పర్యాయం సైతం పదవీబాధ్యతలు సంతృప్తినిచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలంలో ఇటీవలే పదవీకాలం పూర్తిచేసుకున్న వివిధ గ్రామాల సర్పంచ్‌లకు మండల పరిషత్ అధ్యక్షురాలు గౌరవరం పద్మరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సత్కార కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. స్థానిక రైతువేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిపి పద్మారెడ్డి, వైస్ ఎంపిపి శంకర్‌నాయక్, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షులు, కలకొండ ఎంపిటిసి సభ్యులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి,మాడ్గుల, సుద్ధపల్లి, నాగిల్ల ఎంపిటిసిలు పులికంటి లక్ష్మిలక్ష్మయ్య, గ్యార వెంకటయ్య , పాలకూర్ల నారమ్మలతో పాటు తహసీల్దార్ నిరంజన్‌రావు, ఎంపిడిఓ రాఘవులు , ఎంపిఓ వేజన్న, మండల పశువైద్యాధికారి డాక్టర్ గ్యార శేఖర్, ఇంచార్జ్ ఎంఇఓ సర్ధార్‌నాయక్ , పంచాయతిరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఏఇ సూర్యవంశీ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల ఎంపిటిసిలు, ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి సర్పంచ్‌లను ఎంపిపి పద్మారెడ్డి పూలమాలలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్కపల్లి సర్పంచ్ ఏర్పుల జంగయ్య మాట్లాడుతూ తన 5యేండ్ల పదవీకాలంలో ఎదురైన ఇబ్బందులు, గ్రామాభివృద్ధికి చేపట్టి కృషిని వివరించారు. ఆర్కపల్లి గ్రామాభివృద్ధికి సహకరించిన మండల, డివిజనల్, జిల్లాస్థాయి అధికారులు, గ్రామస్థులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్‌లు అందుగుల జయలక్ష్మిరాజు, పోలె కళయాదయ్య, కాట్రావత్ స్వప్నసురేష్‌నాయక్, ఆదిమల్ల పద్మశ్రీనివాస్, వి.రూపదేవిలాల్, గజ్జె విజయనిరంజన్‌గౌడ్, కూకుట్ల వెంకటమ్మజంగయ్య, పల్లేటి పద్మయాదయ్య, నేనావత్ లక్ష్మిభవానీసింగ్, దేవ్లనాయక్, యాదమ్మ, కె. హంసీరాంలాల్, పద్మజగదీశ్, జోజమ్మ, హన్మానాయక్, మాడ్గుల ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు పాల్గొన్నారు.

## బాల్క సుమన్‌పై మాడ్గుల పి.ఎస్‌లో కాంగ్రెస్ నేతల ఫిర్యాదు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09): తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై కేసు నమోదుచేసి చట్టరీత్యా కఠినచర్యలు చేపట్టాలని కోరుతూ మాడ్గుల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ బొజ్జ మోహన్‌రెడ్డి, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా అన్నివర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజాపాలనగావిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అభినందించాల్సింది పోయి అనుచిత వ్యాఖ్యలు, విమర్శలకు దిగడం ఎంతవరకు సమంజసమన్నారు. ముఖ్యమంత్రిపై స్థాయిని మరిచి అనుచితంగా వ్యవహరించిన బాల్క సుమన్‌పై తక్షణమే కేసు నమోదు చేయాలని వారు కోరారు. ఈమేరకు ఫిర్యాదును మాడ్గుల ఎస్.ఐ ఉపేందర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని శ్రావణ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కిరణ్, విజయ్, మెట్టు మహేష్‌గౌడ్, అన్నెపాక శేఖర్, బీరయ్య పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి09):మహిళ అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. బాలాపూర్ మండల్, జల్ పల్లి గ్రామం, వాది-ఇ-హబీబ్ ప్రాంతానికి చెందిన షేక్ సర్వర్ భార్య షాహేదా బేగం వయస్సు 38 సంవత్సరాలు,మదర్సా కార్మికురాలు.ఈనెల 7న ముస్లింల పండుగ జగ్నేకేరాత్ కావడంతో ఇప్పుడే వస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. ఆమె గురించి అతని కుమారులు దర్గా మరియు పరిసర ప్రాంతాలలో సోదాలు చేసినప్పటికీ ఫలించలేదు. రోజు పని నిమిత్తం సాదత్ నగర్ లోని మదర్సా టీచర్ ఇంటికి వెళ్ళేది. ఆమె మరాఠీ, హిందీ,ఉర్దూ భాషలు మాత్రమే మాట్లాడుతుంది. కావున తగు చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అనుమతి లేకుండా నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని నిలిపివేయాలి

### 31 వ, 35 వ డివిజన్ల కార్పొరేటర్లు కమిషనర్‌కు ఫిర్యాదు



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 09); ఎం ఎం సి లోని 119 సర్వే నెంబర్లో మెయిన్ రోడ్డుకు అక్రమ నిర్మాణాలు, సెల్లర్లు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లెనిన్ నగర్ మెయిన్ రోడ్డులో సర్వే నెంబర్ 119 ప్రభుత్వ స్థలంలో గల మెయిన్ రోడ్డు మాస్టర్ ప్లాన్ ప్రకారం 150 ఫీట్లు ఉందని శేఖర్ రెడ్డి అనే అతను 150 ఫీట్ల ఫీడ్బ్యాక్ వదలకుండా ఎటువంటి అనుమతి లేకుండా సెల్లార్ తవ్వు తున్నారని చుట్టుపక్కల ఉన్న అటువంటి ఇండ్లకు ప్రమాదకరం గా మారిందని అనుమతి పత్రాలు లేకుండా అక్రమ నిర్మాణం చేపట్టుతున్నారని,31 వ, 35 వ డివిజన్ల కార్పొరేటర్లు విజయలక్ష్మి సౌందర్య మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వాణి రెడ్డికి ఫిర్యాదు చేశారు. అదేవిధంగా మందమల్లమ్మ మెయిన్ రోడ్డు మిథిలా నగర్ చౌరస్తా నుండి బ్యాటరీ షాప్ వద్ద అనుమతి లేని భవనాలు జిల్లెల గూడ, అంబేద్కర్ విగ్రహం నుండి గాయత్రీ నగర్ వెళుతున్న రోడ్డులో రోడ్డుకి ఇరువైపులా సెల్లార్ గుంతలు తవ్వి భవనాలు నిర్మిస్తున్నారని, వీటిపై ఆర్టి ఏ ఆక్ట్ కింద సమాచారం తీసుకొనగా కార్పొరేషన్ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని తెలియజేయడం జరిగింది. ఇట్టి నిర్మాణాలను తక్షణమే నిలిపివేసి ఆ సెల్లార్లో తీసి నటువంటి గుంతలను గూర్చి అక్రమ నిర్మాణాలు చేపడు తున్నటువంటి ఇంటి యజమానులపై చర్యలు తీసుకుని జరిమానా విధించాలని వారు కోరారు.

# విద్యాభివృద్ధికి కృషి చేస్తా

–వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఆంజనేయులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 9) : ఆదర్శ పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఎం.ఆంజనేయులు నియామితులయ్యారు. హైదరాబాద్ వాసవి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఆదర్శ పాఠశాల పిజికల్ డైరెక్టర్ల సమావేశంలో పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపకుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన ఆదర్శ పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ.... తనపై నమ్మకం ఉంచి రెండవసారి రాష్ట్ర బాధ్యతలు అప్పగించినందుకు రుణపడి ఉంటానని తెలిపారు. బాధ్యతాయుతంగా పనిచేస్తూ జీవో నెం.254 ప్రకారం జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కాంట్రాక్టు పద్ధతిలోకి మార్చే విధంగా, మినిమం టైం స్కేల్ వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. ఆదర్శ పాఠశాలలో ఏ సమస్యలున్న ప్రభుత్వానికి తెలియజేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాఘువేందర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌నాయక్, ఉపాధ్యక్షులు రాధిక, శిరీష, రాము, కోశాధికారి సురేష్, డ్వైజర్లు శేఖర్, కమలాకర్, కిషోర్ తదితరులు ఉన్నారు.

## నేడు పార్లమెంట్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 9) : చేవెళ్లలోని కేవీఆర్ గ్రౌండ్‌లో కొండా వెంకటరంగారెడ్డి, జస్టిస్ కొండా మాదవరెడ్డి స్మారకార్థంగా నేడు పార్లమెంట్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్నట్లు బీజీపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి తెలిపారు. ఉదయం 9:30గంటలకు ఈ టోర్నమెంట్ ప్రారంభమవుతుందని, ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నంలు హాజరవుతున్నారని తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని పార్టీ నాయకులు, క్రీడాకారులు హాజరు కావాలని కోరారు.

## ప్రజల సమస్య పరిష్కారానికి చొరవ చూపిన పర్యావరణ వేత్త నరేందర్‌బాబు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09) : గత కొన్ని వారం రోజుల నుంచి అభ్యుదయనగర్ కాలనీలో జలమండలి ఆధ్వర్యంలో మున్సిపల్ వాటర్ చాలా తక్కువ ప్రెజర్‌తో వస్తున్న కారణంగా చాలా మంది కాలనీవాసులు ఇబ్బంది పడు తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ పర్యావరణ వేత్త నరేందం ‌బాబు నీరు తక్కువ ప్రెజర్‌తో వస్తున్న విషయం తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించారు. అభ్యుదయనగర్‌లోని ప్రధాన రహదారిలో ఉన్న నీటి పైపులైన్‌లో గాలి పీడం వల్ల ఈ సమస్య ఏర్పడిందని అధికారులు తెలిపారని అన్నారు. ఇందుకు గాను ఎయిర్ వాల్వ్ ఏర్పాటు చేశారన్నారు. దీని వల్ల నీటి విడుదల చేసినప్పుడు గాలి వాల్వ్ నియంత్రణతో నీటి ప్రెజర్ పెరుగుతుందని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించినందుకు అభ్యుదయనగర్ కాలనీ వాసులు, 19 వ వార్డులో ఉన్న మైఖేల్ కాలనీ, సంధ్యాకాలనీ, ఇంద్రారెడ్డి కాలనీలకు కూడా సమస్య పరిష్కారం అవుతుందని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కోచింగ్ క్లాస్‌కి వెళ్ళిన విద్యార్థిని అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి09):కోచింగ్ క్లాస్ కి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లిన విద్యార్థిని అదృశ్యమైన ఘటనపై పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది. కేసుకు సంబంధించిన వాస్తవాలు. మహేశ్వరం మండలం, తుక్కుగూడ గ్రామం, సాయిబాబా టెంపుల్ దగ్గర నివాస ముంటున్న మల్లెపు శ్రీనివాస్ కు ముగ్గురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు. అతని పెద్ద కుమార్తె మల్లెపు ప్రవళిక,వయస్సు 21సంవత్సరాలు, ఇంటర్మీడియట్ పూర్తి చేసి దిల్సుఖ్ నగర్ లోని రామయ్య కోచింగ్ సెంటర్లో నీట్ కోచింగ్ కు వెళ్తుంది. ఈనెల 8న సుమారు 7:30 గంటల సమయంలో అతని కూతురు కోచింగ్ క్లాస్ కి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. ఈ విషయంపై శ్రీనివాస్ తన కూతురికి ఫోన్ చేయగా అది స్విచ్ ఆఫ్ అని వచ్చింది. తర్వాత కోచింగ్ సెంటర్ లోని స్నేహితులకు ఫోన్ చేసిన ఆమె కోచింగ్ క్లాస్ కు రాలేదని చెప్పారు.దీంతో శ్రీనివాస్ ఆమె గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో,బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు. కాబట్టి తగు చర్యలు తీసుకోవాలని ఆమె తండ్రి శ్రీనివాస్ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మహాలక్ష్మి పథకం దరఖాస్తుదారుల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలి

## వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



వివరాలు నమోదు చేస్తున్న అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ.

వికారాబాద్,మేజర్న్యూస్(ఫిబ్రవరి09) : ప్రజాపాలనలో భాగంగా మహాలక్ష్మి పథకం క్రింద ప్రజలు అందజేసిన ధరఖాస్తులలో తప్పిదాలను సవరించేందుకు నియమించిన టీములన్ని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పారదర్శకంగా పనులను పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 25వ వార్డులో నారాయణపూర్ గ్రామ పంచాయతీలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటించి ఆన్ లైన్ నమోదు ప్రక్రియ పనులను పరిశీలించారు.500 రూపాయలకే ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ అందించాలానే సంకల్పంతో ప్రభుత్వం ప్రకటించిన పథకాన్ని యాప్లో ఆన్ లైన్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలన్నారు.చేపట్టిన పనులలో తప్పులు దొర్లకుండా వేగవంతంగా ఈ నెల 10 వరకు గ్రామ పంచాయతీలు,మున్సిపాలిటీలలో పనులను పూర్తి చేయాలన్నారు.

ప్రధానంగా దరఖాస్తులో గ్యాస్ ఏజెన్సీ పేరు, కన్స్యూమర్ నెంబర్, రేషన్ కార్డు నెంబర్ వంటి వివరాలను సరిగా పొందు పరచాలన్నారు.అర్హులైన ఏ ఒక్కరు నష్టపోకుండా తప్పులను సరి చేయాలని సూచించారు.

అన్ని మండలాల పరిధిలో ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ పట్టణాలలో మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారుల నేతృత్వంలో గ్రామ, మునిసిపల్ స్థాయిలో ప్రత్యేక టీమ్లను పనిచేస్తున్నాయని తెలిపారు. తప్పులు దొరలకుండా రికార్డులను ఇంటింటికి వెళ్లి పరిశీలించుకొని ఆన్ లైన్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య, ఎంపీఓ నాగరాజు, మున్సిపల్ టి పి ఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలి

- పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి
- పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ః కనీస వసతులు లేక పీర్జాదిగూడ ప్రభుత్వ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అసహనం వ్యక్తం చేసారు.ఈ మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నేతలు శుక్రవారం నాడు పీర్జాదిగూడ 6 వ డివిజన్ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని వసతులు విద్యార్థుల సంఖ్య తదితర అంశాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడుతో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థులు నిత్యం పడుతున్న అవస్థలను చూడాలని, సుమారు 900 మంది విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో సరైన బోధన సిబ్బంది లేరని, స్వచ్ఛమైన మంచినీటి సరఫరా అందడం లేదని కనీసం ఆయాలు, ఇతర సిబ్బంది లేకపోవడంతో అపరిశుభ్రమైన, అసౌకర్యమైన బాత్రూంలు, మురుగు కాలువలుగా మారయని, త్రాగునీరు నల్లాలు దర్శనమిస్తున్నాయని వాపోయారు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో విద్యార్థులు నాణ్యమైన విద్యను ఎలా చదువుతారని తుంగతుర్తి రవి కార్పొరేషన్ పాలకులను ప్రశ్నించాడు.పాఠశాల సెలవు దినాలలో అనేక అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, తక్షణమే పాఠశాల ఆవరణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని తుంగతుర్తి రవి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి,మోహన్, వంగూరి పరమేష్,సుదర్శన్ రెడ్డి,జలగం శరత్ గౌడ్, ఎన్ ఎన్ కె దుర్గ, అంజమ్మ, పరమేష్, కపిల్ తదితరులు పాల్గొన్నారు.

# ధనవంతుడుగా ఎదగాలంటే ఆరోగ్య సూత్రాలు పాటించాలి

## బార్వాద్ ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. వెంకట్ రత్నం



కుష్టి వ్యాధి గోడపత్రికను విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు.

కోటపల్లి,మేజర్న్యూస్(ఫిబ్రవరి09):సమాజంలో ప్రతి వ్యక్తి ధనవంతుడుగా ఎదగాలంటే తప్పనిసరిగా ఆరోగ్య సూత్రాలు పాటించాలని బార్వాద్ జెడ్ పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు వెంకటరత్నం శుక్రవారం పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కుష్టు వ్యాధి నిర్మూలన వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

ఆరోగ్యమనేది తమ చేతులలోనే ఉందని, సమాజంలోని ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటించాలని అన్నారు. సమాజంలో ధనవంతుడు అంటే రోగాలు లేని వారే అని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం వైద్య ఆరోగ్యశాఖ బార్వాద్ సబ్ సెంటర్ ఏ.ఎన్.ఎం ప్రభావతి మాట్లాడుతూ... సమాజంలో ప్రతి వ్యక్తికి వచ్చే జబ్బులు ఆరోగ్య సూత్రాలు పాటించకపోవడం వల్లే వస్తున్నాయని పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు దినచర్యలో నిమగ్నమై తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. దీనివల్ల ప్రజలు అనారోగ్యానికి గురై తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఆర్థిక ఇబ్బందులు నుండి బయటపడుటకు ఆరోగ్యమొకటే ముఖ్యమని, ప్రతి వ్యక్తి ప్రతి దినం ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ జీవించాలని, అప్పుడే వ్యక్తి యొక్క ఆర్థిక పరిపుష్టి జరుగుతుంద న్నారు. అనంతరం కుష్టు వ్యాధి నిర్మూలన గోడ పత్రికను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో బార్వాద్ సబ్ సెంటర్ ఏఎన్ఎం ప్రభావతి, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు డి వేణుగోపాల్, పి రామచంద్రయ్య ,విజయ, ఫరూక్, ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన యస్.కొండల్‌రెడ్డి



మర్పల్లి,మేజర్న్యూస్ (ఫిబ్రవరి 09)ఃతెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని వికారాబాద్‌జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.గతంలో కొండల్‌రెడ్డి బీఆర్‌యస్‌లో కొనసాగి వికారాబాద్‌నుండే కాకా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కూడా తన సత్తా చాటుకున్నారు. గత కొంతకాలం నుండి వికరాబాద్ బిఆర్ యస్ ఎమ్మెల్యే ఆనంద్ ఒటెందు పోకడకు పోవడంతో బీఆర్ఎస్‌కు దూరంగా ఉంటూ వచ్చారు.గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన ప్రసాద్‌కుమార్ ఆద్వర్యంలో రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని పార్టీ విజయానికి ఎంతో కృషిచేశాడు.తనకు మంచి నామీనెటెడ్ పదవి వస్తుందనీ ఆయన పూర్థి నమ్మకంతో ఉన్నట్లు తెలిసింది.

# సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి ఎస్ఐ శ్రీశైలం



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై శ్రీశైలం.

కుల్కచర్ల,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ఃసైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎస్సై శ్రీశైలం అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోనీ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులకు కళాబృందంచే అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమన్నారు. పాఠశాలలో కానీ, బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 100, 181 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తనపై కూడా దృష్టి సారించాలన్నారు. క్రమశిక్షణతో ఉండేలా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జి నర్సింలు, కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవీ కిషన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా నోడల్ అధికారి శంకర్ నాయక్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ఃకుల్కచర్ల మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ విద్యాలయంలో శుక్రవారం జిల్లా నోడల్ అధికారి శంకర్ నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా జూనియర్ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ.. సబ్జెక్టు వారీగా జరిగిన పాఠ్యాంశాల గురించి చర్చించారు. విద్యాలయంలో విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. అనంతరం జూనియర్ కళాశాలకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేనికిషన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జయ జయహే తెలంగాణ గేయ రచయితకు ఘన సన్మానం

### పిట్టల ఆర్గానిక్ తోటను సందర్శించిన అందేశ్రీ



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 09):జయ జయహే తెలంగాణ తెలంగాణ రాష్ట్ర గేయంగా ప్రకటించినందుకుగాను మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ ఎన్ ఎఫ్ సి నగర్ పరిధిలో పిట్టల ఆర్గానిక్స్ లో తెలంగాణ గేయ రచయిత అందేశ్రీని ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయ జయహే తెలంగాణ అనే పాటను రాష్ట్ర గేయంగా ప్రకటించినందుకు అందేశ్రీ గారిని సత్కరించడం అభినందనీయమని. పురుగుమందు రహిత కూరగాయలు మరియు ఆకుకూరలనే వాడాలని అనారోగ్య బారిన పడక ముందే ఆర్గానిక్ ఆకుకూరలను కూరగాయలను తీసుకోవాలని సూచించారు. ఆర్గానిక్ కూరగాయలు మరియు ఆకుకూరలు ఎంతో శ్రమించి తమ విలువైన సమయాన్ని వెచ్చించి పండించిన ఈ ఆకు కూరలు మరియు కూరగాయలు నిజమైన ఆర్గానిక్ పద్ధతిలో పండించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినందుకు పిట్టల కృష్ణవేణి, పిట్టల ఆర్గానిక్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, ఎన్ ఎఫ్ సి నగర్ మాజీ ఎంపీటీసీ జంపాల రమేష్, సామూహిక కార్యకర్తలు పిట్టల శ్రీశైలం, చందుపట్ల జీవన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రథోత్సవం

- ద్రాక్ష పండ్లతో స్వామివారికి అలంకరణ
- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు



రథోత్సవ ఊరేగింపు



ద్రాక్ష పండ్ల అలంకరణలో స్వామివారు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి9) : చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి రథోత్సవం శుక్రవారం కన్నులపండువగా జరిగింది. ప్రతి ఏడాది ఈ రథోత్సవ వేడుకలు అనావాయితీగా నిర్వహిస్తారు. దేవాలయంలో స్వామివారికి అభిషేకం, అర్చన తదితర కార్యక్రమాలను దేవస్థానం ధర్మకర్తలు శ్రీకాంత్, శ్రీపాద్ పూజలు నిర్వహించా రు. రథోత్సవం సందర్భంగా శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి వారిని అంగుర(ద్రాక్ష) పండ్లతో అలంకరిం చారు. సాయంత్రం దేవాలయం నుంచి భూదేవి శ్రీదేవి సమేతస్విుడైన వెంకటేశ్వరస్వామిల ఉత్సవ మూర్తులను రథంపై పెట్టి గోవింద నామస్మరణతో గ్రామంలోని ప్రధాన రోడ్డుపై నుంచి పూరవీధుల్లో రథాన్ని ఊరేగించారు. గ్రామంలోని ఆంజనేయస్వా మి ఆలయం వరకు ఈ రథోత్సవాన్ని భక్తులు లాగుకుంటూ తీసుకెళ్లారు. దారిపోడవున భక్తులు రథోత్సవంపై కొలువుదీరిన దేవతలకు పూజలు నిర్వహించారు. రథాన్ని లాగేందుకు సైతం భక్తులు, గ్రామస్థులు పోటీ పడ్డారు. ఆయా గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకో కుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈవేడుకల్లో దేవస్థానం మేనేజర్ నరేందర్, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, సహకార సంఘం చైర్మెన దేవర వెంకట్‌రెడ్డి, నాయకులు ఆగిరెడ్డి, యా దగిరి, విఠలయ్య, అనంత్‌రెడ్డి, శ్రీనివాస్, నర్సింహ్మారె డ్డి, వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, నర్సింహ్మారెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్, బ్యాగరి నర్సింలు, అన్ని పార్టీల నాయకులు, గ్రామపెద్దలు, యువకులు, వివిధ గ్రామాల ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేఎంసీలోనూ అంబులెన్స్

- అయినా ప్రజలకు తెలియని వైనం
- ఇప్పటికైనా ప్రజలకు అందుబాటులోకి తేవాలంటూ కోరుతున్న స్థానికులు

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌కు ప్రత్యేకంగా అంబులెన్స్ ఉందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానికులు తెలుపుతున్నారు. ఈ అంబులెన్స్‌కు కార్పోరేషన్ నిధుల నుంచి ప్రతి నెల రూ.లక్ష నిధులను అంబులెన్స్ నిర్వాహణకు ఉపయోగిస్తున్నారు. ఈ అంబులెన్స్‌ను ప్రధానంగా కార్పోరేషన్‌లో జరిగే ప్రమాదాలకు అత్యవసర సేవలకు వినియోగించుకోవాల్సి ఉంటుంది. గతంలో కార్పోరేషన్ ప్రజా ప్రతినిధులు అధికారులు క లిసి లక్షల రూపాయలు వెచ్చించి అంబులెన్స్‌ను కొనుగోలు చేశారు. ఆలోచన మంచిదే కానీ దాని ఆచరణలో పెట్టడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు విఫలమవుతున్నారు.

కార్పోరేషన్ పరిధిలోని ప్రజలకు చాలా మందికి అసలు కార్పోరేషన్‌కు ఓ అంబులెన్స్ ఉందన్న సంగతి కూడా తెలీదు. ఈ అంబులెన్స్‌ను వినియోగించుకోవాలంటే ఫోన్ నెంబర్ 91211 06520 నెంబర్‌లకు ఫోన్ చేస్తే మీకు అందుబాటులోకి వస్తుంది. కార్పోరేషన్ అధికారులు




ప్రజాప్రతినిధులు కార్పోరేషన్‌లో అత్యవసర సేవలకు అంబులెన్స్ ఉందని ప్రచారం చేయాలి. కానీ వారికి ఇలాంటి ప్రజలకు ఉపయోగకరమైన ప్రచారం చేసే తీరిక ఎక్కడ ఉందని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ మేరకు స్థానికులు మాట్లాడుతూ.. ఇప్పటికైనా అధికారులు కార్పోరేషన్‌లోని అంబులెన్స్‌ను వినియోగించుకోవాలని సూచిక బోర్డులపై అంబులెన్స్ ఫోన్ నెంబర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇలా వినియోగంలోకి తేనప్పుడు ప్రజాధనం దుర్వినియోగం చేయడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. కానీ ఈ అంబులెన్స్ ఉందని మాత్రం కార్పోరేషన్‌కు సంబంధించిందని ఎవరికి తెలియదు.

## సి.ఎం రేవంత్‌రెడ్డిని కలిసిన యస్.కొండల్‌రెడ్డి



మర్పల్లి మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి09) తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని వికరాబాద్ జిల్లా గ్రంథాలయాసంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్‌రెడ్డిశుక్రవారము మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. గతంలో కొండల్‌రెడ్డి టిఆర్‌యస్‌లో కొనసాగి వికారాబాద్‌నుండే కాకా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కూడా తన సత్తా చాటుకున్నారు.గత కొంతకాలంనుండి వికరాబాద్ బిఆర్‌యస్ ఎమ్మేల్యే ఆనంద్ ఒటెందు పోకడ పోవడంతో దూరంగా ఉంటూవచాచడు .గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రసాద్‌కుమార్ ఆద్వర్యంలో కాంగ్రెస్‌తీర్థం పుచ్చుకుని పార్టీ విజయానికి ఎంతో కృషిచేశాడు తనకు మంచి నామీనెటెట్‌పధవి వస్తుందనీ ఆయన పూర్థినమ్మకంతో ఉన్నట్లు తెలిసింది.

### సేవాలాల్ మహారాజ్ జయంతి

# వేడుకలకు సీఎంకు ఆహ్వానం



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 9): ఈ నెల 15న కొడంగల్ నియోజకవర్గంలో జరిగే శ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలకు రావాలని సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. శుక్రవారం హైదరాబాద్‌లో సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శివరాం చౌహన్, కొడంగల్ మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ శంకర్‌నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, బొంరాస్‌పేట్ మండల మాజీ వైస్ ఎంపీపీ దేశ్యానాయక్, సంతోష్‌నాయక్, సుభాష్‌నాయక్‌లు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎంను వారు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జెడ్పి చైర్‌పర్సన్ సునితా రెడ్డి



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09)ః తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన భేటి విషయంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఉన్నారు.

## బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ

గ్రామ అధ్యక్షుడు చెవులపల్లి కృష్ణ



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09): మండలంలోని బాచుపల్లి గ్రామంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా చెవులపల్లి కృష్ణ, ఉపాధ్యక్షులుగా యాలాల రాఘవేందర్ , అనేగౌని హరీష్ గౌడ్, భూత్ అధ్యక్షులుగా కొంతం యుగంధర్ రెడ్డి, కత్తుల రాజశేఖర్, బూత్ ఉపాధ్యక్షులుగా మద్దెల శ్రీశైలం, ఆనేగౌని నవీన్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శిగా మలగల విజయ్ కుమార్, కార్యదర్శులుగా ఎర్ర రాములు, ఈటమోని శంకరయ్య,కోశాధికారిగా పగడాల సుధాకర్, ప్రచార కార్యదర్శులు కత్తుల మల్లేష్, కత్తుల శ్రీశైలం, కందుకూరి అంజయ్య, కత్తులనరేందర్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఇస్తారు యాదయ్య, బీసీ సెల్ అధ్యక్షులుగా అనే గౌని గణేష్ గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా వలిగి కృష్ణ సలహాదారులుగా సిరిగిరి సుదర్శన చారి , కపాటి పాండురంగ రెడ్డి సోషల్ మీడియా విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు కందుకూరు మహేష్, సిహెచ్ రాజు, పెద్దిగాని మహేందర్, ఉన్ని జగన్, శ్యామల రవి, బ్యాగరి శీను, పగడాల కుమార్ , కత్తుల ధనంజయ, ఉన్ని నాగేష్,శ్యామల పెద్ద యాదయ్య, కత్తుల శ్రీశైలం, కందుకూరి రాజశేఖర్, అర్థం కృష్ణయ్య గుప్తా, పగడాల ముత్యాలు, ఇస్తారు శీను, పగడాల శంకరయ్య, పిరికిరాల కుమార్, పెద్ది గాని జాన్,ఎర్ర అనిల్, కత్తుల నరేష, మంకాల రాజు,కాటం దేవేందర్ గౌడ్, కత్తుల శ్రీనివాసు, కందుకూరి శేఖర్ ,కత్తుల రామకృష్ణ , శ్యామల పవన్, కందుకూరి మహేందర్ శ్యామల శేఖర్,దేవోజీ శివ, పోలే శేఖర్ గుప్తా, మద్దేల శశి కుమార్, ఎండి సయ్యద్ బాబా, ఇటమోనీకృష్ణ, ఆనేగోని నాగేష్ గౌడ్, ఎగిరి శెట్టి మల్లేష్, , ఎగిరిశెట్టి శ్రీనివాసు,దేవోజీ లక్ష్మయ్య లను ఎన్నుకున్నారు.

# గృహజ్యోతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

● ఏఈ సత్యనారాయణ రెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 09)ః మేడిపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో గృహజ్యోతి పథకానికి విద్యుత్ శాఖ అధికారులు కౌంటర్ ఏర్పాటు చేసినట్లు పీర్జాదిగూడ ఏఈ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. కరెంట్ బిల్లు కోసం విద్యుత్ అధికారులు మీ ఇంటికి వచ్చినట్లయితే, సంబంధిత పత్రాలు చూపించి అప్డేట్ చేసుకోవచ్చునని, లేనిచో మేడిపల్లి తహసీల్దార్ కార్యాలయంలో కూడా చేసుకోవచ్చని అన్నారు. కౌంటర్ వద్దకు రేషన్ కార్డు జిరాక్స్, ఆధార్ కార్డు కరెంట్ బిల్ 6 గ్యారంటీల పథకానికి అప్లై చేసిన రషీద్ తీసుకొని రావడం తో నిమిషాల వ్యవధిలో కరెంట్ మీటర్ నెంబర్ కు అనుసంధానం చేయడం జరుగుతుందని, వచ్చే నెల నుండి 200 యూనిట్ల లోపు విద్యుత్ బిల్లులు నేరుగా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.ఇట్టి సదా అవకాశాన్ని తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రజలందరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని త్వరగా అప్డేట్ చేయించుకున్నట్లయితే మీరు గృహజ్యోతి పథకానికి అర్హులవుతారని,లేనిచో మరల మీరు కరెంటు బిల్లు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. కావలసిన పత్రాలు:ఆధార్ కార్డ్ జిరాక్స్ తెల్ల రేషన్ కార్డ్ జిరాక్స్ కరెంట్ బిల్లు జిరాక్స్ 6 గ్యారంటీల కు అప్లై చేసిన రషీద్,ఒక రేషన్ కార్డుకు ఒక విద్యుత్ మీటర్ మాత్రమే అనుసంధానం చేస్తారు. ఒకవేళ రెండు మూడు మీటర్లు ఉన్నట్లయితే అన్నింటి కి అనుసంధానం చేయడం కుదరదని,సొంత ఇల్లు కాకపోయినా కిరాయికి ఉన్నట్లయితే ఇంటి యజమాని కరెంట్ బిల్లు తీసుకొని వెళ్లి అప్డేట్ చేయించుకోవచ్చు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీర్జాదిగూడ ఏఈ సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## చిన్నారులు ఉపాధ్యాయులుగా మారిన వేళ



బోంరాస్ పేట్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ః ప్రతిరోజు చిన్నారులు ఉపాధ్యాయులు చెప్పిన విద్యను క్రమ శిక్షణ గా వింటూ, నేర్చుకుంటున్నా పాఠాలను చిన్నారులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి, తోటి విద్యార్థులకు తాము చదివిన చదువుని పాఠాలుగా బోధించారు. బోంరాస్ పేట్ మండల కేంద్రంలోని స్వామి వివేకానంద పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. డీఈవోగా విజయ్, ఎంఈఓ జయంతి, ప్రధానో పాధ్యాయునిగా అవంతి, పిఈటి ఆనంద్, ఇలా తదితర ఉపాధ్యాయులుగా 32 మంది చిన్నారులు విధులు నిర్వహించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ మన తెలంగాణ విలేకరి, నరసింహులు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారులు ఈ వయసు నుండే ఉపాధ్యాయ వృత్తి ఎంచుకోవడం ఎంతో సంతోషదగ్గ విషయమని ఉపాధ్యాయ వృత్తికి సమాజంలో గౌరవ మర్యాదలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.

## విద్యార్థులు ఒత్తిడికిలోను కాకుండా చదవాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న తహసిల్దార్ మురళీధర్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ఃపరీక్షలు సమీపించడంతో విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తహసిల్దార్ మురళీధర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసి పదోతరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పదిలో చక్కగా చదివి మంచి ఫలితాలను తీసుకురావాలన్నారు.

★ప్రజా పాలనలో తప్పుగా నమోదైన గ్యాస్ కనెక్షన్ వెరిఫికేషన్....

ప్రజా పాలనలో సబ్సిడీ గ్యాస్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులలో తప్పుగా నమోదు చేయబడిన గ్యాస్ కనెక్షన్ల నెంబర్లను గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి గ్యాస్ కనెక్షన్ నెంబర్లను తహసిల్దార్, కుల్కచర్ల స్పెషల్ ఆఫీసర్ మురళీధర్ లబ్ధిదారుల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తప్పుగా నమోదైన వారి నుండి మాత్రమే సరైన గ్యాస్ కనెక్షన్ నెంబరు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తు సమయంలో సరైన కనెక్షన్ నెంబర్ వేసిన వారు రీ వెరిఫికేషన్ కోసం రావాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది రమేష్, యాదయ్య, అనంతయ్య, తదితరులు ఉన్నారు.



## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి

బిజెపి గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ఃసంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలన్ని బిజెపి గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... యావత్ భారతదేశంలో 15 కోట్ల జనాభా కలిగిన బంజారా లంబాడీలు ఉన్న ప్రత్యేకంగా తెలంగాణలో 40 లక్షల జనాభా కలిగిన గిరిజనుల ఆరాధ్య దైవం అయినటువంటి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15న అధికారికంగా సెలవు ప్రకటించాలని అన్నారు. ఇందులో భాగంగా గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించి విద్యా, ఉద్యోగాల్లోను గిరిజనులు వెనుక పడుతున్నారని అలాగే తండాలకు గ్రామ పంచాయతీలుగా నామకరణం మాత్రమే చేశారు. వాటిని రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ప్రకటించాలి, ప్రతి గ్రామ పంచాయతీకి 10 కోట్ల నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ః బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్ పరిధిలోని ఐ ఐ సి టి, బీమ్ రెడ్డి నగర్ కాలనీలో కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి కాలనీ వాసులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక కాలనీ వాసులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేస్తామని తెలిపారు.డివిజన్ పరిధిలో ఏలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కారం చేస్తామని అన్నారు.బీమ్ రెడ్డి నగర్ కాలనీ లో రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించి ప్రజలకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఔట్ సోర్సింగ్ పోస్టులకు దరఖాస్తులు

● కళాశాల ప్రిన్సిపల్ ఎం.విజయ కుమారి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09)ః ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన వివిధ కేటగిరీల పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపల్ ఎం.విజయ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. తాండూరు పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న నర్సింగ్ కళాశాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్ 2 పోస్టులు కలిగి ఉండగా పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమా అండ్ కంప్యూటర్ అప్లికేషన్ లేదా బ్యాచిలర్ ఇన్ కంప్యూటర్ సైన్స్ విద్యా అర్హత కలిగి ఉండాలని, రికార్డ్ అసిస్టెంట్ 2, హౌస్ కీపర్ 4 పోస్టులకు డిగ్రీ అర్హత, అసిస్టెంట్ లైబ్రరీ 1 పోస్టుకు డిగ్రీ లేదా డిప్లమా ఇన్ లైబ్రరీ సైన్స్ చదివి ఉండాలన్నారు. ఆఫీస్ సబార్డినేట్ 6, ల్యాబ్ అటెండెంట్ 5, లైబ్రెరి అటెండెంట్ 3 పోస్టులకు పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని ఆమె తెలిపారు. హెవీ వెహికల్ డ్రైవర్ 1 పోస్టుకు పదవ తరగతి చదివి హెవీ వెహికల్ లైసెన్స్ కలిగి ఉండాలని అదేవిధంగా డ్రైవర్ 1 పోస్టుకు పదవ తరగతి ఉత్తీర్ణత తో పాటు ఫోర్ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఆమె అన్నారు. ఐటిఐ ఎలక్ట్రానిక్స్ లేదా డిప్లమా ఇన్ ఎలక్ట్రానిక్స్ ఉత్తీర్ణత కలిగిన వారు 1 పోస్ట్ కలిగి ఉన్నందున అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. పై పోస్టలకు సంబంధించి 18 సంవత్సరాల నుండి 43 సంవత్సరాలు వయసు కలిగిన అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లతో రెండు జతల దరఖాస్తును ఈనెల 12 నుండి 17 వరకు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల తాండూర్ నందు సమర్పించాల్సిందిగా ఆమె తెలిపారు. ఏదేని సమాచార నిమిత్తం 9948176126 ను సంప్రదించాల్సిందిగా ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09)ః మండల పరిధిలో శుక్రవారం లక్ష్మీనా రాయణపూర్ గ్రామ సమీ పంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడిచేసి పేకాట ఆడుతున్న నలుగురిని అరె స్టు చేశారు,యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుం ది. ఎస్ఐ పి శంకర్ తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీనారాయణపూర్ సమీపంలో ఖాళీ స్థలంలో కొందరు వ్యక్తులు పేకాడుతున్నట్లు సమాచారం అందింది. ఈమేరకు పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేశారు. అక్కడ పేకాడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టుచేసి వారి నుంచి రూ.14100 నగదు, స్వాధీనం చేసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శంకర్ హెచ్చరించారు,ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## సీఈఐఆర్ పోర్టల్‌తో ఫోన్ రికవరీ

★ బాధితునికి సెల్ ఫోన్ అందజేసిన యాలాల ఎస్ఐపి శంకర్




యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09)ః యాలాల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సెల్‌ఫోన్లు దొంగతనానికి గురైనా,పోగొట్టుకున్నా బాధితులు సెంట్రలైజ్డ్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిఫికేషన్ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్‌లో పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకుంటే త్వరగా ఫోన్లు గుర్తించి బాధితులకు అప్పగిస్తామని యాలాల ఎస్ఐ శంకర్ తెలిపారు.బషీరాబాద్ మండలం మాసన్ పల్లి గ్రామానికి చెందిన రాజు లక్ష్మీనారాయణపూర్ పెట్రోల్ బంకు సమీపంలో మొబైల్ ఫోన్ పోగొట్టుకో పోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు,ఈ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ ను రికవరీ చేసి శుక్రవారం యాలాల పోలీస్ స్టేషన్లో బాధితునికి అందజేశారు,ఈ సందర్భంగా ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లకు రాకుండానే ఇంటివద్ద నుంచే ఈ పోర్టల్‌లో ఫోన్ వివరాలను నమోదు చేసి ఫిర్యాదు చేయవచ్చు అన్నారు,ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందికి శాంత్ కుమార్ ను ఎస్సై అభినందించారు.

## ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి సహకారంతో.. విద్యార్థులకు స్కాన్ అండ్ లర్న్ డిజిటల్ పాఠ్యపుస్తకాల పంపిణీ

**మాడ్గుల మండలం ఆర్కపల్లి, కొల్కులపల్లి, అవురుపల్లి, నాగిల్ల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డిజిటల్ పాఠ్యపుస్తకాల పంపిణీ చేసిన ఫౌండేషన్ సభ్యులు**





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థుల ప్రయోజనార్థం ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నేత సుంకిరెడ్డి రాఠవేందర్‌రెడ్డి సహకారంతో సమకూర్చిన స్కాన్ అండ్ లర్న్ డిజిటల్ పాఠ్యపుస్తకాలను శుక్రవారం మాడ్గుల మండలం ఆర్కపల్లి, మాడ్గుల, కొల్కులపల్లి, అవురుపల్లి, నాగిల్ల గ్రామాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తమ ర్యాంకులను సాధించాలన్న సంకల్పంతో, డిజిటల్ ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా కార్పొరేట్ చదువులకు ధీటుగా స్కాన్ అండ్ లర్న్ డిజిటల్ కంటెంట్ పుస్తకాలు రూపొందించడం జరిగిందని తెలిపారు. ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాన్ని కాంక్షించి కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులందరికి ఈ పాఠ్య పుస్తకాలను అందించడం జరుగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు ఫౌండేషన్ సభ్యులు ఈర్ల శివ, గొడుగు మల్లయ్య, సుధాకర్, శివ, ఎరుకలి శివ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో టైక్వాండోలో చిన్నారులకు పథకాలు



మహేశ్వరం, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09): తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనగర్ ( గార్డెనియా గ్రో విలాస్ రామ్ కి డిస్కవరీ సిటీ) చిన్నారులు టైక్వాడ్ లో జాతీయ స్థాయి పథకాలను సాధించారు. ఈ కాలనీకి చెందిన బొజ్జ విక్రం రెడ్డి, సుదీప్తి దంపతుల చిన్నారులు ధ్రువ, హవీసులు శుక్రవారం రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ లో జరిగిన ఇండియా టైక్వాడ్ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో రెండవ సబ్ జూనియర్, క్రెడిట్ జూనియర్ ఇండియా టైక్వాడ్ టీమ్ పూమ్స్ సబ్ జూనియర్ విభాగాలలో రాణించారు. ఇందులో ధ్రువ రజిత పథకం, హవీసు కౌశ్య పథకాలను సాధించారు. జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన చిన్నారులను కోచ్ విజయ్ తో పాటు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## డిసిసి ఉపాధ్యక్షులు వై.విని సత్కరించిన కాంగ్రెస్ ఎస్టీసెల్ నేతలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులుగా నియమితులైన మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన యాచారం వెంకటేశ్వర్లుగౌడ్‌ను శుక్రవారం కాంగ్రెస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు నేనావత్ హరిలాల్‌నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జఠావత్ లాలునాయక్‌లు సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లుగౌడ్ డిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న తరుణంలో జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి సమిష్టగా కృషిచేయాలని వై.విని కోరారు.

## నూతన ఓటరు నమోదు కార్యక్రమం



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 9)ః మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్ అల్కాపూర్ టౌన్షిప్ రోడ్ నెంబర్ 4 వివేకానంద పార్కులో బిజెపి ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆనందరావు ఆద్వర్యంలో నూతన ఓటరు కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించి ప్రతి ఒక్కరు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు సి.బీరప్ప, నాయకులు వేణు, మహిళా మోర్చా అధ్యక్షులు అనితాదేవి, శివరాంరెడ్డి, డా. శర్మ, డా. జమీర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

### ఘనంగా అద్భుత బాలయేసు పుణ్యక్షేత్రం వార్షికోత్సవ మహోత్సవాలు





తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09) : రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, తుర్కయంజాలు మున్సిపాలిటీ పరిధిలో గల కమ్మగూడలో ఉన్న అద్భుత బాలయేసు పుణ్యక్షేత్రం వార్షిక మహోత్సవాలను ఈనెల 11వ తేదీ నుండి ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు .ఈ వేడుకలను చూడటానికి ఇరు తెలుగు రాష్టల నుండే కాకుండా కేరళ, తమిళనాడు మొదలయినా ఇతర రాష్టల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై అద్భుత బాల యేసును దర్శించుకొని ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొంటారని నిర్వాహకులు చర్చ్ ఫాథర్ చిన్నప్ప రెడ్డి తెలిపారు.ఆదివారం ఉదయం 4 గంటలకు దివ్య బలిపూజా కార్యక్రమాన్ని పాస్టర్ ఆరోగ్యాస్వామి ప్రారంభిస్తారని,5 గంటలకు విల్సన్ -దివ్య బలిపూజా, ఉదయం 6 గంటలకు బోయిగూడ నుండి బాలయేసు తేరు ప్రదక్షిణ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు తేరు ప్రదక్షిణ,5 గంటలకు దివ్య ప్రసాద ఆశీర్వదం ఉంట్టుందని వారు తెలిపారు.బాలయేసు మహోత్సవాలను పురష్కరించుకొని తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు.

## బిజెపి కార్యకర్తల నుండి విశేష స్పందన

★మాజీ సింగిల్ విండో చైర్మన్ బిజెపి సీనియర్ నాయకులు కొలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 09); భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు బిజెపి చలో గావ్, చలో బస్తీ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ కార్యకర్తల నుండి విశేష స్పందన లభిస్తుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17 వ డివిజన్ లో పోలింగ్ బూత్ నెంబర్ 342, 349లలో ఈ కార్యక్రమ బూత్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బస్తీ లోని కీలకమైన కార్యకర్తలను వ్యక్తులను ఈ సందర్భంగా కలవడం జరిగిందని రాబోయే రోజులలో మన ప్రధాని మోడీ కి మద్దతు పలికి విజయాలను ప్రజలకు వివరించాలని కార్యక్రమంలో బూత్ కమిటీ నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ నాయకులు పి. సుధాకర్, ఎం. ప్రభాకర్ రెడ్డి, రామిడి రాములు, లక్ష్మణ్, రవికుమార్, బాలరాజ్ ,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

### వంటేరు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఉచిత వైద్య శిబిరం



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 09); 20వ డివిజన్లో ఉచిత వైద్య శిబిరకార్యక్రమం. గీతాంజలి లయన్స్ క్లబ్ మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెల గూడ 20 వ డివిజన్ ఓల్డ్ గాయత్రీ నగర్ లో శ్రీ శారద లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ఆవరణలో ఉచిత వైద్య శిబిర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షులు గీతాంజలి లయన్స్ క్లబ్ నెంబర్ వంటేరు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పస్ట్ లయన్స్ క్లబ్ కోటేశ్వరరావు ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్స్ క్లబ్ వి మహేందర్ రెడ్డి సెకండ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్స్ క్లబ్ సుధాకర్ రెడ్డి, రెండవ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ వెంకటేశ్వరరావు, సాధు ప్రభాకర్ రెడ్డి, లయన్స్ బీరం రాజేశ్వర్రెడ్డి, జోన్ చైర్మన్ హరిబాబు, ప్రెసిడెంట్ ఎస్ వెంకట్ రెడ్డి, సెక్రటరీ ఓజోన్ ఆసుపత్రి నేత్రాలయ ఆసుపత్రి వారి సహకారంతో 500 మందికి ఉచిత హెల్త్ చెకప్ లు పరీక్షలు చేయడం శుక్రవారం జరిగిందన్నారు. కార్యక్రమంలో గీతాంజలి లయన్స్ క్లబ్ సభ్యులు బి వెంకట్ రెడ్డి, ఎం.వి చారి, జి మల్లారెడ్డి, పి వెంకటేష్, కే .లోక రెడ్డి వి. శ్రవణ్ కుమార్ రెడ్డి, ఈ వి సత్యనారాయణ, రఘు, వెంకట్ రెడ్డి, ఓజోన్ హాస్పిటల్ శ్రీ నేత్రాలయ ఐ ఆసుపత్రి డాక్టర్ రమ్య నాయుడు డాక్టర్ శ్రీనివాసరావు మధుసూదన రెడ్డి అరుణ ఉమాదేవి గణేష్ సంజన సాయి తేజ లక్ష్మీ తదితరులు పాల్గొని వివిధ వ్యాధులపై చికిత్సలకు పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎం సి కార్పొరేటర్ చల్లా కవిత బాల్ రెడ్డి, కాలనీవాసులు మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## లార్డ్స్ పాఠశాలలో క్రీడోపై అవగాహన సదస్సు



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 09); బడంగ్పేట్ మున్సిపల్ పరిధిలోని లార్డ్స్ హై స్కూల్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ చదివే విద్యార్థులకు క్రీడో కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం నాడు జరిగిన ఈ కార్యక్రమంలో లార్డ్స్ పాఠశాలచైర్మన్ సిద్దాల బీరప్ప హాజరై ఆయన మాట్లాడుతూ... పెరుగుతున్న విద్యా ప్రమాణాలను దృష్టిలో పెట్టుకుని వాటికి అనుగుణంగా విద్యాబోధన చేస్తూ విద్యార్థులలో నైపుణ్య అభివృద్ధి చేయడమే కాకుండా వారిని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం కోసం లార్డ్స్ పాఠశాల ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందని అన్నారు. వైస్ చైర్మన్ బైర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రీ ప్రైమరీ విద్యార్థులు ఇప్పటినుండే ప్రయోగశాలలో విద్య నేర్చుకుంటే భవిష్యత్తులో మంచి ప్రావీణ్యం గల పౌరులుగా తయారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమానికి తిలకించిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందంతో హర్షాత్రేఖాలు వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో డీన్ సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ రామిరెడ్డి, సంతోష్ , భానూరు శ్రీనివాసరెడ్డి, ఇన్చార్జి రేఖా సాగర్, క్రీడో ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పీవీకి భారతరత్న ఇవ్వడం తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా..

### మేడ్చల్ బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఘట్‌కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 09):పీవీ నరసింహారావు కు భారతరత్న ఇవ్వడం తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు మేడ్చల్ బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ పీవీ నరసింహారావు కి భారతరత్న ఇవ్వడం తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు.

అపరచానిక్యుడు బహు భాషల కోవిదుడు తెలంగాణ మట్టి గడ్డలో పుట్టిన మేలిమిరత్నం వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్ష్మీపూర్ లో జన్మించిన కారణజన్ముడు ముద్దుబిడ్డ పాములపర్తి వెంకట నరసింహారావు పీవీ నరసింహారావు మాజీ ప్రధానమంత్రికి భారతరత్న అవార్డు అరుదైన గౌరవం దక్కడం చాలా సంతోషంగా ఉందన్నారు. పివి నరసింహారావును గుర్తించిన నరేంద్ర మోడీ గారి కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు భారతదేశ క్లిష్ట పరిస్థితుల్లో పరిస్థితుల్లో ఉన్నప్పుడు భారతదేశాన్ని తన అపర చాణిక్య రీతిలో మైనార్టీ ప్రభుత్వంతో భారతదేశాన్ని ఉన్నతమైన స్థానంలో నిలబెట్టిన తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు అని ఆయనకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని నరేంద్ర మోడీ గారికి కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# అనురాగ్ విశ్వవిద్యాలయం డేటా డైనమో

### 24 గంటల హ్యాకథాన్ విజయవంతంగా ఆవిష్కరణ





ఘట్‌కేసర్,మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 09):ఘట్‌కేసర్ అనురాగ్ విశ్వవిద్యాలయం డేటా సైన్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన డైనమో 24 గంటల హ్యాక్-థాన్‌ను విజయవంతంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 250 మంది విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గౌరవనీయమైన సంస్థల నుండి విభిన్న విద్యా నేపథ్యాల నుండి 78 బృందాలను ఏర్పాటు చేసి ఆకట్టుకునేలా పాల్గొన్నారు.ప్రారంభ వేడుకలో ముఖ్య అతిథి, టాస్క్ యొక్క శ్రీకాంత్ సిన్హా పాల్గొని, డేటా సైన్స్ రంగంలో వారి ఉత్సాహం మరియు నిబద్ధతను అభినందించారు. మిస్టర్ సిన్హా అనురాగ్ విశ్వవిద్యాలయం అప్లికేషన్ ఇంజనీరింగ్ ఓరియెంటెడ్‌లో విద్యార్థిని ప్రోత్సహిస్తున్నందుకు అభినందించారు మరియు వారు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లను అందజేస్తామని ఉద్ఘాటించారు.ఈవెంట్ యొక్క గొప్పతనాన్ని జోడిస్తూ, క్లిక్‌లోని సీనియర్ అకడమిక్ ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీ పంకజ్ ముతే గౌరవ అతిథిగా వ్యవహరించారు. మిస్టర్ మూతే డేటా సైన్స్ అభివృద్ధి చెందుతున్న ల్యాండ్‌స్కేప్‌పై విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. పాల్గొనే వారి అంకితభావానికి మెచ్చుకున్నారు, ఇది భారతదేశపు మొదటి డేటాథాన్ అని మిస్టర్ మూతే పేర్కొన్నారు. నైపుణ్యం కలిగిన డేటా సైంటిస్టులుగా మారే ప్రయాణంలో అనుభవం మరియు నిజ సమయ సమస్య పరిష్కారం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.

హ్యాకథాన్‌కు విశేష స్పందన రావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎం. శ్రీదేవి గౌరవనీయ సమక్షంలో ఈ కార్యక్రమం ఆవిష్కృతమైంది. అనురాగ్ యూనివర్సిటీ డీన్స్ - డాక్టర్ జి. విష్ణు మూర్తి, డాక్టర్ కె. సుధీర్ రెడ్డి - పాల్గొనే వారి ఆదర్శవంతమైన జట్టుకృషి మరియు సమస్య పరిష్కార నైపుణ్యాల కోసం వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్, డాక్టర్ బాలాజీ ఉట్ల మరియు అనురాగ్ విశ్వవిద్యాలయం డైరెక్టర్ శ్రీ అనురాగ్ పల్లా, ఆవిష్కరణ మరియు నైపుణ్యాభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని పెంపొందించడంలో సంస్థ యొక్క నిబద్ధతను సమిష్టిగా ధృవీకరించారు.

# ఈవిఎంల పరిశీలన...





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఫిబ్రవరి,09):త్వరలో రాబోతున్న పార్లమెంటరీ ఎన్నికల నిర్వహణలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ లో రాష్ట్ర అదనపు ఎలక్ట్రోరల్ ఆఫీసర్ లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌తో కలిసి కలెక్టరేట్‌లో జరుగుతున్నా ఫస్ట్ లెవెల్ ఈవిఎంల చెకింగ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా ఢిల్లీ నుండి వచ్చిన ఎన్నికల పరిశీలకులు నవీన్ దుద్ది, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలతో కలిసి కలెక్టరేట్ లో జరుగుతున్నా ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈవీఎం, వివి ఫ్యాట్, బ్యాలెట్ బాక్స్‌ల పనితీరును ఈసిఐఎల్ కంపెనీ ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా పలు రాజకీయ పార్టీల ప్రతినిధుల ను, ఎన్నికల పరిశీలకులు కలిశారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. హరి ప్రియ, తహసీల్దార్ రాజేశ్వర్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా మాస శివరాత్రి పూజలు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09) : ఘనంగా మాస శివరాత్రి పూజలను నిర్వహించారు. గురువారం రాత్రి మండల కేంద్రం శామీర్ పేట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో (శివాలయం) ఆలయ ప్రధాన అర్చకులు మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి రుద్రాభిషేకం, అర్చన, హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. భజన మండలి ఆధ్వర్యంలో భక్తి గీతాలు ఆలపించారు. భక్తుల సహకారంతో అన్నదానం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

# శ్రీలత యొక్క చాప్టర్ రచించడం సంతోషకరం

### ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రాత్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09) : శ్రీలత యొక్క చాప్టర్ రచించడం సంతోషకరమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్: ఇష్రాత్ అన్నారు. శుక్రవారం శామీర్‌పేట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నూతనంగా డాక్టర్: శ్రీలత యొక్క చాప్టర్ ను ప్రిన్సిపల్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. (బీకాం, బిఏ మొదటి సంవత్సరం ఫైనాన్స్ అకౌంటెంట్ - 2) ప్రిన్సిపల్ మాట్లాడుతూ... ఈ పుస్తకంలో కామర్స్ డిపార్ట్మెంట్ అయినా శ్రీలత సహకారం తను చేసిన కృషిని, స్ఫూర్తిని రచయితలో తను ఒక్కరు కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇలాంటి పుస్తకాలు చదివి విద్యార్థులు భవిష్యత్తులో చరిత్ర సృష్టించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# విశ్వకర్మలంతా ఐక్యంగా ఉండాలి

### వడ్ల పాండురంగాచారి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న విశ్వకర్మలు

పరిగి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09): విశ్వకర్మలు,విశ్వబ్రాహ్మణులంతా ఐక్యంగా ఉండాలని విశ్వబ్రాహ్మణ సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు వడ్ల పాండురంగాచారి, స్వర్ణ కార సంఘం పరిగి అధ్యక్షుడు చెన్నయ్యచారిలు అన్నారు. పరిగి మున్సిపల్‌లో శుక్రవారం విశ్వబ్రహ్మణ,విశ్వకర్మ సంఘం నూతన క్యాలండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మ కులస్తులంతా ఐక్యంగా ఉండి పోరాడితేనే ఏదైనా సాధించగలుగుతామన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగాలంటే మన బలం, బలగాన్ని నిరూపించుకోవాలన్నారు. ఈ క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జగదీశ్ చారి, విశ్వకర్మ సంఘం ఉపాధ్యక్షుడిగా రవి చారి, రమేష్ చారి,కార్యదర్శులుగా రామలింగం చారి, వినోద్ చారి, కోశాధికారులుగా బ్రహ్మచారి, సలహాదారులుగా నవీన్ చారి, రఘు చారి, రాజేశ్ చారి తదితరులు క్యాలండర్ ఆవిష్కరించారు.



బొంరాస్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 9): జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో భాగంగా గత నెల 28న బొంరాస్ పేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉపన్యాసం, కవిత్వం, డ్రాయింగ్ తదితర పోటీలు నిర్వహించారు. పోటిల్లో విద్యార్థులు శైలజా, పవన్ కుమార్, గంగోత్రి ప్రతిభ కనబర్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ రాధిక, పాపిరెడ్డి, భవానీ, సాహెబా, హారికాంత్, రామకృష్ణ, చిలములు మైలారం, రమేశ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 11న నందిగామకు కాంగ్రెస్ న్యాయయాత్ర

▶▶ పార్టీ శ్రేణులంతా తరలివచ్చి విజయవంతం చేయాలి ▶▶ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహులు యాదవ్



నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సమగ్రాభివృద్ధిని కాంక్షించి మహ బూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయయాత్ర ఈనెల 11న నందిగామ మండలానికి చేరుకుంటుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహులు యాదవ్ తెలిపారు. గ్రామీణ ప్రజల సమస్యలను తెలుసుకొని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా వంశీచంద్‌రెడ్డి చేపట్టిన న్యాయయాత్రకు స్వాగతం పలికేందుకు మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం నందిగామ మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జంగా నర్సింహులు యాదవ్ మాట్లాడుతూ పాలమూరు న్యాయయాత్ర ఈనెల 11న మండలంలోని చేగూరు, వెంకమ్మగూడ, వీర్లపల్లి, అప్ప రెడ్డిగూడాల మీదుగా సాయంత్రం 6 గంటలకు నందిగామకు చేరుకుంటుందన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద కార్నర్ మీటింగ్ ఉంటుందని తెలిపారు. ఈ న్యాయ యాత్రలో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉమ్మడి జిల్లాలకు చెందిన పలువురు కాంగ్రెస్ అగ్రశ్రేణి నాయకులు పాల్గొననున్నట్లు జంగా నర్సింహులు యాదవ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేపల్లె శంకరయ్య గౌడ్, ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమారస్వామి గౌడ్ , చంద్రపాల్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాండురంగ రెడ్డి, పసుల బుచ్చయ్య, ధరూర్ సతీష్ పాటిల్, మాజీ సర్పంచ్ కావాలి కృష్ణ, గుండాల స్వాములయ్య, తులసి రామ్ చౌహాన్, పాండు, ఆకుల జ్ఞానేశ్వర్, నవాపేట్ రవీందర్‌గౌడ్, కుందారం వెంకటరెడ్డి, అంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 9): గ్రామీణ ప్రాంతాల అభివృాఎద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ఎంపీపీ కృాఎపేష్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తుర్కగూడెం,కప్పాడు గ్రామాలలో స్వేచ్ఛ స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పరిసరాల పరిశుభ్రత కోసం యువతతో పాటు అందరూ భాగస్వాములు అవ్వాలని అన్నారు. గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్ల ఎలాంటి అంటువ్యాధులు ప్రబలకుండా ఉంటుందని అన్నారు. మైదాన ప్రాంతాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణానికి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో వర్రపసాద్ రెడ్డి, ఏఈ ప్రణీత్, ఎంపిటిసి భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో పరిశుభ్రత తప్పనిసరి

▶▶ యాచారం ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్యం పై పరిశీలన

▶▶ విద్యార్థులు విద్యను నిర్లక్ష్యం చేయకూడదు

▶▶ యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష



యాచారం మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09): యాచారం ప్రభుత్వ పాఠశాలలో ఎంపీపీ కొప్పు సుకన్య భాషా ఆధ్వర్యంలో పారిశుధ్ద్య కార్మికులతో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం అనంతరం ఆమె మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలను అధికారులతో పాటు ఆమె సందర్శించారు. విద్యార్థుల శుభ్రత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఎండాకాలంలో చెట్లను ఎండిపోకుండా సంరక్షించాలని సిబ్బందితో వివరించారు. పాఠశాల లో చెట్లు పచ్చదనంలో ఉండాలని సూచించారు. అంటువ్యాధులకు నివారణ చర్యలు అధికారులు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులతో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. విద్యార్థుల విద్య పట్ల నిర్లక్ష్యం చేయెద్దని ఉపాధ్యాయులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి. ఎంఈఓ వెంకట్ రెడ్డి. సెక్రటరీ తిరుపతయ్య. ఉపాధ్యాయులు. ఆశా వర్కర్లు. గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 11న 5వ తరగతి ప్రవేశ పరీక్ష

**అర్హులైన విద్యార్థులందరూ తప్పకుండా హాజరు కావాలి : ప్రిన్సిపల్ కుకుంట్ల యాదయ్య**



యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 09)యాచారం మండల కేంద్రంగా కొనసాగుతున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/జూనియర్ కళాశాల శంషాబాద్ నందు 11 ఫిబ్రవరి 2024 ఆదివారం ఉదయం 11 గంటలకు ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష జరగనుందని ప్రిన్సిపల్ కూకుట్ల యాదయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ. ఈ పరీక్షకు ఇప్పటికే తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడం జరిగిందని. హాల్ టికెట్ లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల శంషాబాద్ ప్రవేశపరీక్ష కేంద్రంగా ఉన్నట్లయితే అట్టివారు యాచారం మండల కేంద్రంలోని డేవిడ్ మెమోరియల్ కళాశాల ప్రాంగణంలో కొనసాగుతున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు హాజరై పరీక్ష వ్రాయవలసి ఉంటుందని ప్రిన్సిపల్ తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సకాలంలో పరీక్ష కేంద్రానికి హాజరు కావాలని కోరారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులు హాల్ టికెట్, పెన్ను, పెన్సిల్, ప్యాడ్ వంటివి మరిచిపోరాదని, ఒకవేళ హాల్ టికెట్లో ఏమైనా తప్పులు ఉన్నట్లయితే తగు ఆధారాలు చూపించి మార్చుకునే అవకాశం కల్పిస్తున్నామని ప్రిన్సిపల్ తెలియజేశారు.

## ఇద్దరి మృతికి కారణమైన లారీ డ్రైవర్‌కు

# 10యేండ్ల జైలుశిక్ష

**వివరాలు వెల్లడించిన నందిగామ సి.ఐ ప్రసాద్**

నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09):అతివేగంతో, అజాగ్రత్తగా లారీని నడిపి ఇద్దరి మృతికి కారణమైన లారీ డ్రైవర్‌కు 10యేండ్ల జైలుశిక్ష, 10వేల రూపాయల జరిమానాను విధిస్తూ శుక్రవారం ఎల్‌బినగర్ కోర్టు న్యాయమూర్తి తీర్పు వెలువరించినట్లు నందిగామ సి.ఐ ప్రసాద్ తెలిపారు. ఈమేరకు ఆయన వెల్లడించిన వివరాల మేరకు 2021 సంవత్సరం డిసెంబర్ 7న రాత్రిఅందాజా 7-15గంటల సమయంలో మలిశెట్టి యశ్వంత్ అనే వ్యక్తి టిఎస్ 07యుఎ1984 నంబర్ గల లారీని షాద్‌నగర్ వైపు నుండి కొత్తూర్ వైపు అజాగ్రత్తగా, అతివేగంగా నడుపుతూ రోడ్డుపక్కన ఎండిపోయిన చెట్టును ఢీకొట్టి అదే చెట్టును లారీతో ఈడ్చుకెళ్ళి రోడ్డుపక్కన స్కూటిని నిలిపి మాట్లాడుతున్న నందిగామకు చెందిన పి. సురేష్ (27) అనే వ్యక్తితో పాటు అదే గ్రామానికి చెందిన నిమ్మగడ్డ శ్రీధర్ అనే వ్యక్తిని ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా మిగతావారికి రక్తగాయాలైనట్లు వివరించారు. అప్పటి సి.ఐ రామయ్య మృతుల కుటుంబీకులైన నిమ్మగడ్డ ధినకర్ శ్రీధర్‌ల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా కేసు విచారణ అనంతరం శుక్రవారం న్యాయమూర్తి హరిష నేరస్తుడైన మలిశెట్టి యశ్వంత్‌కు 10 సంవత్సరాల జైలుశిక్షతో పాటు 10వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు సి.ఐ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు తీర్పు వివరాలను శుక్రవారం సి.ఐ ప్రసాద్ ఒక ప్రకటనలో వివరించారు.

# ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి





ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 9) : విద్యార్థులు రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ బి.గురునాయుడు అన్నారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ ఇన్‌స్టిట్యూషన్స్ లో నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్ సేఫ్టీ మరియు యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. రోడ్డు భద్రత మరియు మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం గురునానక్ విద్యా సంస్థలలోని జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) యొక్క సభ్యుల ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ బి.గురునాయుడు మాట్లాడుతూ...రోడ్లపై డ్రైవింగ్ చేసేటప్పుడు ట్రాఫిక్ నియమాల గురించి తెలుసుకోవాలని అన్నారు. టు వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ మరియు కార్ డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో డ్రగ్స్ దుర్వినియోగంపై వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా కళాశాల విద్యార్థులలో మిషన్ పరివర్తన్ తీసుకురావాలనే లక్ష్యంతో పనిచేస్తుందని ఆయన అన్నారు. అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ మారయ్య మాట్లాడుతూ..డ్రైవింగ్‌లో ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్‌లు, సీటుబెల్టులు ధరించడం, డ్రైవింగ్‌లో మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉండటం, పాదచారుల భద్రత, క్రాస్‌వాక్‌ల పట్ల గౌరవం కలిగి ఉండడం, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ బి.గురునాయుడు, పోలీస్ స్టేషన్ ఎస్సై మారయ్య, రోడ్ సేఫ్టీ టెక్నికల్ టీం ఇన్స్పెక్టర్ స్టాలిన్ జోసెఫ్ వారి సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

**-సీఐటీయూ మండల కన్వీనర్ బుగ్గరాములు**



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09): ఫిబ్రవరి16 న జరిగే దేశ వ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ బుగ్గరాములు పిలుపునిచ్చారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండల పరిషత్ ఆఫీసర్ ఎంపీవో లక్పతి నాయక్ కి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బుగ్గరాములు మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ప్రమాద బీమా రూ. 10 లక్షలు కల్పించాలన్నారు. వారంతపు, పండగ సెలవులతో పాటు జాతీయ సెలవులు గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పల్లె ప్రగతి విజయవంతం పరిశుద్ధ కార్మికులతో సాధ్యమైంద గుర్తు చేశారు. కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనుక ఈ నెల 16 న జరిగే దేశవ్యాప్త సమ్మెలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కోశాధికారి దేవదాస్, జిల్లా నాయకులు నరేష్, కరోబార్ లు మల్లేష్, యాదయ్య, ఐలయ్య, రాజశేఖర్ సిబ్బంది మల్లేష్, బాల్ రాజ్, కిషన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణకు... అల్బెన్‌డజోల్ మాత్రలు

- పంపిణీ కార్యక్రమం విస్తృతంగా చేపట్టాలన్న కలెక్టర్
- జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో సమిక్షా సమావేశం
- కరపత్రాలు, గోడ పత్రికలను ఆవిష్కరించిన కలెక్టర్ శశాంక





రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09) : ఒక ఏడాది వయస్సున్న చిన్నారుల నుంచి 19 సంవత్సరాల వయస్సు గల వారందరికీ ఈ నెల 20న తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని కలెక్టర్ శశాంక సూచించారు. ఈ మేరకు శుక్రవారం నాడు జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ సమిక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నులి పురుగుల నివారణ (అల్బెన్ డజోల్) మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్ లో కరపత్రాలు, గోడప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నులి పురుగుల వల్ల పిల్లలలో ఎదుగుదల లోపించడం, మందబుద్ధి, రక్తహీనత, చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలకు లోనవుతారని అన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతియేటా రెండు పర్యాయాలు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 20వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని వసతి గృహాలు, విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, కిశోర బాలబాలికల సంఖ్యకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి అల్బెన్ డజోల్ మాత్రలు పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఏవైనా కారణాల వల్ల మాత్రలు తీసుకోలేకపోయిన వారికి ఫిబ్రవరి 27వ తేదీన అందజేసేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన 8 లక్షల 9 వేల 357 మంది పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయడానికి 40 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా 1774 మంది ఆరోగ్య సిబ్బంది మరియు అంగన్వాడీ సిబ్బందితో టీచర్లను సమన్వయం చేసి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయించేలా అవగాహన కలిగించాలని, గ్రామాలలో టామ్ టామ్ ద్వారా తెలియ చెప్పాలని, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. అన్ని పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, అంగన్వాడీ కేంద్రాలలో వంద శాతం పిల్లలకు టాబ్లెట్స్ వేసేలా కార్యాచరణ ఉండాలని, ఆరోజు పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నులిపురుగులను నివారించి ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు ప్రతి సంవత్సరం రెండు విడతలుగా ఫిబ్రవరి, ఆగష్టు మాసాలలో నివారణ దినోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని, అన్నం తిన్న తరువాత ఒకటి నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం టాబ్లెట్ పొడి చేసి, 2 నుండి 3 సంవత్సరాల పిల్లలకు ఒక టాబ్లెట్ పొడి చేసి 3 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర నమిలి మింగే విధంగా వేయాలని సూచించారు. పిల్లలకు మాత్ర వేయగానే తాగేందుకు తగిన త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అన్ని జాగ్రత్తలు తీసుకొని వంద శాతం ఆల్బండజోల్ మాత్రలు వేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నూటికి నూరు శాతం విజయవంతమయ్యేలా వైద్య, విద్యా శాఖతో పాటు ఐసీడీఎస్, సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

విటమిన్-ఏ

విటమిన్-ఏపై కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 13 నుండి 18 వరకు 6 రోజుల క్యాంపెయిన్ ఉంటుందని 9 నెలల వయస్సు గల పిల్లల నుండి ఒక సంవత్సరం వయస్సు గల పిల్లలకు విటమిన్-ఏ మందు, ఒక సంవత్సరం వయస్సు నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు రెండు డోసులు తప్పక వేయించాలని అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తల్లి తండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. మండల, గ్రామ స్థాయిలో డీఈఓ, పిడి మెప్మా, పిడి డీఆర్డీఏ, మహిళా శిశు సంక్షేమ అధికారి, డీపీఓ, జెడ్పీ సీఈఓల సమన్వయంతో సమావేశాలు నిర్వహించి 9 నెలల వయస్సు గల పిల్లల నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు విటమిన్-ఏ మందు వేయించాలని ఆదేశించారు.

పల్స్ పోలియో...

పల్స్ పోలియోపై కలెక్టర్ మాట్లాడుతూ... మార్చి 3వ తేదీన పల్స్ పోలీయో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 0-5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులందరికి పోలియో చుక్కలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మార్చి 4 నుండి 6వ తేదీ వరకు ఇంటింటికి తిరుగుతూ పిల్లలకు పోలియో చుక్కలు అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో మురికి వాడలు, ఇటుక బట్టీల వద్ద నివసించే పిల్లలను గుర్తించి పోలియో చుక్కాలు వేయాలని తెలిపారు. రంగారెడ్డి జిల్లాను పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వేంకటేశ్వర రావు, జెడ్పి సీఈఓ దిలీప్ కుమార్, డీఆర్డీఓ పిడి ప్రభాకర్, ఇంచార్జి డీపీఓ సంధ్యారాణి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి పద్మజా రమణ, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి, సంబంధిత జిల్లా అధికారులు, డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ ఫామ్ హౌస్‌పై ఎస్ఓటి పోలీసుల దాడి



మొయినాబాద్ మేజర్ న్యూస్ :గుట్టు చప్పుడు కాకుండా రెండు నెలలుగా వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ ఫామ్ హౌస్ పై ఎస్ఓటి పోలీసులు దాడి చేసి వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా గుట్టు రట్టు చేశారు ఇద్దరూ నిర్వాహకులు నలుగురు వీటిలో ఒక్క వాచ్మెన్ ముగ్గురు బాధిత మహిళలను పోలీసులు పట్టుకున్నారు ఈ సంఘటన మండల పరిధిలోనీ కనకమామిడి రెవెన్యూ లో గల హ్యాపీ హోమ్ వెంచర్ లోని రాజు ఫామ్ హౌస్ లో గురువారం చోటు చేసుకుంది మొయినాబాద్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కనకామామిడి రెవెన్యూ లో గల హ్యాపీ హోం వెంచర్లో హైదరాబాద్కు చెందిన రాజు ఫామ్హౌస్ ఉంది దాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాజమండ్రి కి చెందిన శ్రీనివాస్ మొయినాబాద్ కు చెందిన రాజులు కొంతకాలంగా లీజుకు తీసుకొని నడుపుతున్నారు లీజుకు తీసుకున్న

## వ్యభిచారం గృహం నడుపుతున్న ముఠా గుట్టు రట్టు

ఫామ్ హౌస్ లో గత రెండు నెలలుగా వ్యభిచారం నడువుతున్నారు ఆంధ్ర ప్రాంతం నుండి మహిళలను తీసుకొచ్చి ఫామ్ హౌస్ లో ఉంచి నగరం నుండి వచ్చే యువకులతో పాటు మొయినాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న యువకుల వద్ద డబ్బులు తీసుకొని వ్యభిచారం సాగిస్తున్నారు ఫామ్ హౌస్ లో వ్యభిచారం జరుగుతుందని పక్కా సమాచారంతో రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలీసులు స్థానిక పోలీసులతో కలిసి గురువారం రాత్ర 12 గంటల తర్వాత ఫామోజుపై దాడి చేసి నిర్వాహకులు శ్రీనివాస్ రాజు తో పాటు నలుగురు వీటిలో ముగ్గురు మహిళలు వాచ్మెన్ ను అదువులోకి తీసుకున్నారు వారి వద్ద 17880 రూపాయలు నగదు 17 కండోమ్ ప్యాకెట్లు 11 సెల్ ఫోన్లు వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు పట్టుబడిన వారిని మోయనాబాద్ పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి శుక్రవారం సాయంత్రం వారిని రిమాండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## కోట్లాది రూపాయలు ఖర్చు చేశారు...బాత్రూంకు డోరు మరిచారు

## ఇది బడంగ్‌పేట్ మునిసిపాలిటీ లీల






బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 09); బడంగ్పేట్ నూతన మున్సిపల్ భవనానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి టౌన్ ప్లాన్ గదిలో బాత్రూంకు డోర్ మరిచారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆర్భాటంగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవనం మౌలిక వసతులకు నోచుకోని దృశ్యం ఇక్కడ కనిపిస్తుందిని అనుకుంటున్నారు. గత కొద్ది రోజుల క్రితం అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన మున్సిపల్ కార్పొరేషన్ భవనంలోని టౌన్ ప్లానింగ్ అధికారి పనిచేస్తున్న గదిలో బాత్రూంకు తలుపు లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. దీనితో అధికారులు మహిళలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే వారు కరువయ్యారని మున్సిపాలిటీకి వస్తున్న ప్రజలు ముక్కుపై వేలేసుకుంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి టౌన్ ప్లానింగ్ అధికారి గదిలో ఉన్న బాత్రూంకు తలుపులు ఏర్పాటు చేయాలని స్థానిక మహిళా ఉద్యోగులు తదితరులు కోరుతున్నారు.

# 14 నుంచి శెట్టిపల్లి శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 9 ) మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 14 నుంచి 18వ తేదీ వరకు ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు గ్రామ సర్పంచ్ ఎగిరి శెట్టి గోదాదేవి సత్యం, ఆలయ చైర్మన్ సింగిని శ్రీనివాస్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో జరిగే కార్యక్రమాల వివరాలు వివరించారు. 14న గణపతి పూజ అభిషేకము, 15న ఉదయం 11 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం, 16న స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 17న చక్రతీర్థము ఆశీర్వచనం, 18న ముగింపు కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా శెట్టిపల్లి గ్రామం నుండే కాక చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వెంకటేశ్వర స్వామి భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరవుతారన్నారు.

## సిడ్నీలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం ఔట్‌లెట్ ప్రారంభం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో లిటిల్ ఇండియా ఆవరణలోని హారీస్ పార్క్ లో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నూతన షో రూమ్ ఔట్లెట్ ను శుక్రవారం ప్రారంభించారు. ప్రముఖ ఆస్ట్రేలియన్ క్రికెటర్ బ్రెట్ లీ ముఖ్యఅతిథిగా హాజరై షోరూంను ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే 6వ అతి పెద్ద ఔట్లెట్ ను సిడ్నీలో అందుబాటులోకి రావడం తొలి భారతీయ ఆభరణాల బ్రాండ్ గా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ చరిత్ర సృాఎష్టించింది అన్నారు. ప్రతి ఒక్కరు ఎంతగానో ఇష్టపడే బంగారు ఆభరణాలు డైమండ్స్ మలబార్ గోల్డ్ యొక్క ప్రత్యేకతలన్నారు. కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇంటర్నేషనల్ ఆపరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్యామ్లాల్ అహ్మద్, ఇండియా ఆపరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఓ. ఆషర్, ఫర్ ఈస్ట్ అండ్ ఆస్ట్రేలియా రీజినల్ మేనేజర్ అజిత్ తో పాటుగా సిడ్నీ ప్రభుత్వ ప్రతినిధులు, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిర్వాహక సిబ్బంది, కస్టమర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.